ప్రజాశక్తి
శనివారం 04 మార్చి 2023



ప్రజల భాగస్వామ్యంతోనే ట్రాఫిక్ నియంత్రణ

- 'ట్రాఫిక్ మిత్ర' ప్రారంభంలో ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్



మాట్లాడుతున్న ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రజల భాగస్వామ్యంతోనే ట్రాఫిక్ నియంత్రణ సాధ్యమవుతుందని కర్నూలు జిల్లా ఎస్‌పి సిద్ధార్థ కౌశల్ అన్నారు. శుక్రవారం కర్నూలు ట్రాఫిక్ విభాగం పోలీసుల ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని రాజ్ విహార్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన 'ట్రాఫిక్ మిత్ర' కార్యక్రమాన్ని జిల్లా ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ ప్రారంభించారు. ఎస్‌పి మాట్లాడుతూ.... రాష్ట్రంలోనే మొదటిసారిగా కర్నూలు జిల్లా ట్రాఫిక్ పోలీసు విభాగం వారు ట్రాఫిక్ మిత్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. జిల్లా ప్రజలను, పౌరులను పోలీసు సేవలలో భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. కర్నూలు పరిధిలో ఏక్కడైనా ఎవరైనా తమ కళ్ళముందు వాహనదారులు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడినట్లయితే ఫోటో తీసి http://kurnoolpolice.in/trafficmitra ను క్లిక్ చేసి అందులో అప్ లోడ్ చేయాలన్నారు. ట్రాఫిక్ ఉల్లంఘనకు పాల్పడినట్లు పంపించిన ఫోటోలు, వీడియోలను కర్నూలు ట్రాఫిక్ పోలీసు విభాగం వారు విచారణ , నిర్ధారణ చేసి చలనా విధిస్తారన్నారు. ప్రతి ఒక్క పౌరుడు పోలీసు అవుతారన్నారు. కర్నూలు ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రజల సౌకార్యర్థం ఏవిధంగా సేవలందించాలనే ఆలోచనలు, సలహాలను కూడా పోలీసు వెబ్ సైట్‌లో తెలియజేస్తే ఆ దిశగా పని చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఫోటోలు, వీడియోలు బాగా అప్ లోడ్ చేసిన వివరాలను గుర్తించి ముగ్గురికి బహుమతులు అందజేస్తామన్నారు. కర్నూలు ట్రాఫిక్ పోలీసులు పట్టణంలో 70 మంది కి పైగా ఉంటారన్నారు. కర్నూలు జనభా 7 లక్షల దాకా ఉండవచ్చన్నారు. కర్నూలు ట్రాఫిక్ పోలీసులు ప్రతి చోట ఉండి విధులు నిర్వహించడం కష్టమన్నారు. ప్రజలు, యువత కూడా సహాకారం అందించాలన్నారు. అందరూ కూడా కళాశాలల్లో, పాఠశాలలో విద్యార్థులకు కూడా ఈ ట్రాఫిక్ మిత్ర కార్యక్రమం గురించి తెలియజేయాలన్నారు. అనంతరం ట్రాఫిక్ మిత్ర పోస్టర్ (గోడ పత్రిక)ను ఎస్‌పి ఆవిష్కరించారు. http://kurnoolpolice.in/trafficmitraలో మొబైల్ నంబర్‌తో మీరు లాగిన్ అయి "ట్రాఫిక్ మిత్ర" కాలమ్‌లో ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ , రాంగ్ పార్కింగ్, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడుపుట, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హైల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడుపుట, సీట్ బెల్ట్ లేకుండా కారు నడపడం వంటి వివిధ రకాల ట్రాఫిక్ ఉల్లంఘన ల పై పోలీసు వెబ్ సైట్ లో వివరాలు నమోదు చేయవచ్చన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన ప్రాంతం, వాహనం నెంబర్ లేదా వాహనం చిత్రాలు లేదా వీడియో తీసి పోలీసు వెబ్ సైట్ లో నమోదు చేయవచ్చున్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కర్నూలులో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు, ట్రాఫిక్ నిబంధనలు కట్టు దిట్టంగా అమలు చేసేందుకు ట్రాఫిక్ మిత్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. పోలీసు వెబ్ సైట్ ప్రారంభం తర్వాత ఇప్పటికే 532 ఫిర్యాదులు వచ్చాయన్నారు. విచారణ చేసి 76 మంది పై రూ.37 వేల 553 జరిమానా విధించామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి వెంకటాద్రి, ట్రాఫిక్ డిఎస్‌పి నాగభూషణం, కర్నూలు పట్టణ డిఎస్‌పి కెవి.మహేష్, సిఐలు శ్రీనివాసులు, అబ్దుల్ గౌస్, రమణ, ఆర్ ఎస్‌ఐలు, ఎఎస్‌ఐలు, ట్రాఫిక్ కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

మహిళలే అధికం...

- పట్టభద్రుల్లో 56.54 శాతం మహిళా ఓటర్లు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ సాగుతోంది. ఇప్పటికే పోటీలో నిలిచే అభ్యర్థుల జాబితా ఖరారు కావడంతో అభ్యర్థులు ప్రచారం మునిగిపోయారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి ఉమ్మడి కర్నూలు జిల్లాలో 1,178 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో మహిళలే అధికంగా ఉన్నారు. ఉమ్మడి జిల్లాలోని పట్టభద్ర ఓటర్లలో 512 మంది పురుషులు, 666 మంది మహిళలు ఉన్నారు. అన్ని రెవెన్యూ డివిజన్లలోనూ పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉంది. మొత్తం ఓటర్లలో అత్యధికంగా ఆత్మకూరు రెవెన్యూ డివిజన్‌లో 268 మంది ఓటర్లు ఉండగా అత్యల్పంగా పత్తికొండ రెవెన్యూ డివిజన్‌లో 144 మంది ఓటర్లు ఉన్నారు. పురుష ఓటర్లకు సంబంధించి అత్యధికంగా నంద్యాల డివిజన్‌లో 111 మంది ఉండగా అత్యల్పంగా పత్తికొండ డివిజన్‌లో 63 మంది ఉన్నారు. మహిళా ఓటర్లకు సంబంధించి అత్యధికంగా ఆదోని డివిజన్‌లో 154 మంది ఉండగా అత్యల్పంగా పత్తికొండ డివిజన్‌లో 81 మంది ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో ఇతర ఓటర్లు ఒక్కరు కూడా లేరు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ కోసం కర్నూలు జిల్లాలో 66 పోలింగ్ కేంద్రాలను, నంద్యాల జిల్లాలో 56 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

డివిజన్ వారీగా పట్టభద్ర ఓటర్లు ఇలా...

డివిజన్	పురుషులు	స్త్రీలు	మొత్తం
ఆదోని	105	154	259
పత్తికొండ	63	81	144
కర్నూలు	87	104	191
డోన్	75	96	171
నంద్యాల	111	137	248
ఆత్మకూరు	71	94	268
మొత్తం	**512**	**666**	**1178**

పిఎంజెవై కార్డులు పూర్తి చేయండి

- రీసర్వే పై అపోహలు వీడండి - కలెక్టర్ కోటేశ్వరరావు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

పిఎంజెవై కార్డులను వచ్చే గురువారం నాటికి పూర్తి చేయాలని, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రీసర్వేపై అపోహలు వీడాలని కలెక్టర్ పి.కోటేశ్వర రావు తెలిపారు. శుక్రవారం ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ఎమ్మిగనూరు అర్బన్, రూరల్ లేఅవుట్లను పరిశీలించారు. బనవాసి గ్రామ సచివాలయంలోని హాజరు పట్టిక, ఉద్యోగుల మూవ్‌మెంట్ రిజిస్టర్, తదితర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పిఎంజెవై కార్డులకు సంబంధించిన వివరాలను వాలంటీర్ల చేత సేకరించి వచ్చే గురువారం నాటికి అందరికీ అందజేయాలని తెలిపారు. జగనన్న రీసర్వేపై ఎటువంటి అపోహలూ పెట్టుకోవద్దని, ఎటువంటి సమస్యలు ఉన్నా మొబైల్ మేజిస్ట్రేట్‌గా డిప్యూటీ తహాశీల్దార్‌ను నియమించామని చెప్పారు. వారి ద్వారా సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంటుందని అక్కడికి వచ్చిన గ్రామస్తులకు వివరించారు. రీసర్వే అప్పీల్స్‌ను పరిశీలించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన కియోస్క్ ఆపరేషన్ మిషన్‌ను పరిశీలించి వాటిలో డేటా ఫీడ్ చేసే విధానాన్ని వ్యవసాయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ కాలానికి సంబంధించి విత్తనాల పంపిణీ ఎంత చేశారు, వాటిని ఎక్కడ నమోదు చేశారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ-కేవైసీని పూర్తి చేయించాలని వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో రైతులకు అందించాల్సిన సహాయ, సహకారాలపై వ్యవసాయ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎమ్మిగనూరు అర్బన్, రూరల్‌లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ డిఇని అడుగగా మొత్తం ఎమ్మిగనూరు రూరల్ (ఏనుగులబాల) లేఅవుట్‌లో 160 ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. వాటిలో బేస్‌మెంట్ లెవెల్-82, రూఫ్ లెవెల్-2, రూఫ్ కాస్ట్ - 4, పూర్తయిన ఇళ్లు - 3 మిగిలిన 69 ఇళ్లు మొదలు పెట్టాల్సి ఉందని వివరించారు. ఎమ్మిగనూరు అర్బన్‌లో 1,158 ఇళ్లు మంజూరు కాగా, వాటిలో బేస్‌మెంట్ లెవెల్ - 770, రూఫ్ కాంక్రీట్ - 6, పూర్తయిన ఇళ్లు - 5, ఇంకా 371 ఇళ్లు ప్రారంభించాల్సి ఉందని హౌసింగ్ డిఇ కలెక్టర్‌కు తెలిపారు. మొదులు కానీ ఇళ్ల నిర్మాణాలను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. లేఅవుట్‌కు అప్రోచ్ రోడ్డు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పంచాయతీ రాజ్ సిబ్బందికి సూచించారు. పూర్తయిన ఇంటి నిర్మాణాలకు మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, తహాశీల్దార్ జయన్న, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ కోటేశ్వరరావు

రూ.169.47 కోట్లతో కార్పొరేషన్ బడ్జెట్

- కర్నూలు నగరపాలక సంస్థ ఆమోదం

ప్రజాశక్తి-కర్నూలు కార్పోరేషన్

కర్నూలు నగరపాలక సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.169.47 కోట్ల అంచనాలతో బడ్జెట్ రూపొందించారు. ఈ సమావేశాన్ని కర్నూలు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం ఆమోదించింది. శుక్రవారం కొత్త కౌన్సిల్‌హాల్లో బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నగర మేయర్ బివై. రామయ్య అధ్యక్షత వహించారు. 2023-24 సంవత్సరానికి 169.47కోట్లు ఆదాయం వస్తుందని, రూ.148.05కోట్లు ఖర్చు చేయాలని, రూ.21.42 కోట్లు బడ్జెట్ మిగులు ఉండే విధంగా బడ్జెట్ రూపొందించి నట్లు సమాచారం. అయితే ఈ సందర్భంగా కర్నూలు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎంఎ. హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ కర్నూలు నియోజకవర్గానికి బడ్జెట్లో వ్యత్యాసం చూపకుండా అందరికీ సమానంగా బడ్జెట్‌ను కేటాయించాలని కోరినట్లు సమాచారం.

ప్రశ్నించే గొంతుకగా ఉంటాం

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు
- కర్నూలులో విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కాబోయే శాసనమండలి ఎన్నికల్లో గెలిపించి మండలికి పంపిస్తే ప్రశ్నించే గొంతుకగా వ్యవహరిస్తానని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం కర్నూలు నగరంలో ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలలో, వివిధ రకాల కార్యాలయాల్లో పట్టభద్ర ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయవాదులను కలిసి అభ్యర్థించారు. పోస్టాఫీసులో కూడా పలువురు ఉద్యోగులను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా పలు చోట్ల ఓటర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మందబలం పెంచుకునేందుకు ఆరాటపడుతున్న అధికార పార్టీ ప్రజా సమస్యల పరిష్కారానికి మాత్రం దృష్టి సారించడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రభుత్వ శాఖల్లో ప్రభుత్వ పోస్టులు ఖాళీగా ఉన్నా వాటిని భర్తీ చేయడం లేదన్నారు. ఉపాధ్యాయ పోస్టులు కూడా భర్తీ చేయడం లేదన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ , డిఎస్‌సి విడుదల చేస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ హామీని నిలబెట్టుకోలేదన్నారు. ప్రస్తుత అధికార పార్టీ అభ్యర్థి ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని ప్రకటిస్తూ మరోసారి పట్టభద్ర ఓటర్లను మోసం చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి ఎక్కడ ఎలాంటి సేవ చేయకపోయినా ఇప్పుడు చట్టసభలకు వెళ్లేందుకు పోటీ చేస్తున్నారన్నారు. విద్యార్థి దశ నుండి తాను ప్రజా పోరాటాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ముందుకు సాగుతున్నానన్నారు. శాసనమండలికి తనను పంపిస్తే అన్ని వర్గాల పక్షాన నిలబడి ప్రశ్నిస్తానని హామీ ఇచ్చారు. రాయలసీమ జిల్లాలో నిరుద్యోగం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న డిఎస్‌సి ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని పేర్కొన్నారు. ఈనెల 13న జరిగే మండలి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి అయిన తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ఎస్‌ఎఫ్‌ఐ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.నరసింహా, జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, నగర కార్యదర్శి సాయి, సోషల్ మీడియా కన్వీనర్ ఎల్ల గువేర, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, బిసి సంఘం సీనియర్ నాయకులు టి.శేష పని తో పాటు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.


జిల్లా కోర్టు ఆవరణలో ప్రచారం నిర్వహిస్తున్న నాగరాజు


ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న నాగరాజు

పోతుల నాగరాజు గెలుపునకు కృషి

- డిసిసి అధ్యక్షులు సుధాకర్ బాబు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు గెలుపునకు కృషి చేస్తామని డిసిసి అధ్యక్షుడు సుధాకర్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం కర్నూలు డిసిసి కార్యాలయంలో సుధాకర్ బాబును పోతుల నాగరాజు కలిసి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ బాబు మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుని ఆదేశాల మేరకు తప్పనిసరిగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపునకు కషి చేస్తామని చెప్పారు. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు తరపున ప్రచారం కూడా చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.


కరపత్రం విడుదల చేస్తున్న సుధాకర్‌బాబు, నాగరాజు

పత్తికొండలో స్కానింగ్ సెంటర్లు తనిఖీ

జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్

ప్రజాశక్తి-పత్తికొండ : లింగ నిర్ధారణ స్కానింగు నిర్వహిస్తే ఆస్పత్రి యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ అన్నారు. పత్తికొండ పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో గర్భిణి స్కానింగ్ సెంటర్లను జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్, సిబ్బందితో కలిసి ప్రభుత్వ ఆసుపత్రి ప్రైవేటు శ్రీరామ, పుష్ప, అంజుమ్ ఆసుపత్రులను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో లింగ నిర్ధారణ స్కానింగ్ నిర్వహించే యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గర్భస్థ పిండ పరీక్షా ప్రక్రియ నియంత్రణ , దుర్వినియోగ నివారణ చట్టం- 1994 ను పకడ్బందీగా చేపట్టాలను అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్య సంస్థలకు తగు సలహాలు సూచనలు అందజేశారు. స్కానింగ్ సెంటర్లు , క్లినిక్ నిర్వహించేవారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అనుమతులు, తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ వైద్యాధికారి విజయభాస్కర్, మద్దికెర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా ,పుచ్చకాయల మాడ వైద్యాధికారి అరుణ్ కుమార్,హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..



గాలికుంటు టీకాలతో పాడిని కాపాడుకుందాం


పశువులను పరిశీలిస్తున్న డాక్టర్ ప్రవీణ్‌కుమార్

ప్రజాశక్తి-సి బెళగల్ : గాలికుంటూ వ్యాధి నివారణలో భాగంగా ప్రభుత్వం మండలానికి 400 డోసులు కేటాయించిందని టీకాలతో పాడిని కాపాడు కుందామని పశువైద్యులు ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మొదటి టీకా కార్యక్రమంలో భాగంగా 152 పశువులకు వైద్యం అందించినట్లు తెలిపారు. టీకాలతో కాలి పుండ్లు, నోటి పగుళ్ళు, అస్వస్థత, వంటి వ్యాధులు దూరమవుతాయని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సిబ్బంది సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే :ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోలీసు గ్రీవెన్స్ డే ను నిర్వహిస్తున్నామని కర్నూలు జిల్లా ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే ను శుక్రవారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు , ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది మొత్తం 30 మంది వ్యక్తిగత, స్పౌస్, చిల్డ్రన్స్ మెడికల్ సమస్యల గురించి జిల్లా ఎస్‌పికి స్వయంగా విన్నవించు కున్నారు. జిల్లా ఎస్‌పి సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. సిబ్బందికి ఫిర్యాదులను, సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఒ ఎఒ సురేష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్ పాల్గొన్నారు.



చెరువులను పరిశీలించిన చీఫ్ ఇంజనీర్

ప్రజాశక్తి-తుగ్గలి : హంద్రీనీవా నుండి తుగ్గలి మండలంలోని వివిధ చెరువులకు నీటిని అందిస్తామని చీఫ్ ఇంజనీర్ కబీర్ బాష, ఎస్ఇ రెడ్డి శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాతన, తుగ్గలి, రాంపల్లి తదితర చెరువులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హంద్రీనీవాని నుండి మండలంలోని చెరువు అన్నింటికి నీటిని నింపడానికి దాదాపుగా పైప్ లైన్లు పూర్తి అయ్యాయన్నారు. అతి త్వరలోనే తుగ్గలి మండలంలోని అన్ని చెరువులకు హంద్రీనీవా ద్వారా నీటిని నింపుతామన్నారు. దీంతో అటు సాగుకు ఇటు తాగుకు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఇప్పటికే బొంది మడుగుల చెరువుకు ట్రైన్ రన్ కింద నీటిని నింపే ప్రయత్నం చేసామన్నారు. అది విజయవంతం కావడంతో మండలంలోని చెరువులకు నీటిని నింపుతామన్నారు. డిఇలు రామకృష్ణ, రవీంద్రనాథ్ రెడ్డి, జెఇ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



కంకర కార్మికుల కూలిరేట్ల సమస్యలపై స్పందించాలి

-బోర్ బ్లాస్టింగ్ చేస్తున్న క్వారీ యజమానులపై చర్యలు తీసుకోవాలి
-సిఐకి, తహాశీల్దార్‌కు విన్నపం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఉలిందకొండ కంకర కార్మికుల కూలి రేట్లపై అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కల్లూరు మండల తహాశీల్దార్ రమేష్ బాబును, తాలూకా సిఐ శ్రీనివాస్ రెడ్డిని కంకర కార్మికులు ప్రజలు కలిసి వినతి పత్రం అందజేశారు. ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ సిఐటియు మండల కార్యదర్శి కె. మధు, నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామంలో ఉండే కంకర మిషన్లలో పనిచేసే కంకర కార్మికులు గత నెల రోజులుగా పనులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. యాజమాన్యం, లేబర్ అధికారులు స్పందించడం లేదన్నారు. తక్షణమే కూలీ రేట్లు పెంచి పనులు కల్పించాలన్నారు. గ్రామంలో 300 కుటుంబాలు కంకర కొట్టే వృత్తిగా జీవనం సాగిస్తున్నారు. రెండేళ్ల క్రితం ఒక రకం ఒక ట్రాక్టర్ రూ.480 రెండవ రకం ఒక ట్రాక్టర్ 540 చొప్పున యజమానులకు ఇస్తూ పనులు చేస్తున్నారని అన్నారు. రెండేళ్లకు ఒకసారి జనవరి నెలలో రేట్లు పెంచే సాంప్రదాయం ఉందని దానికి అనుగుణంగా ఈ సంవత్సరం జనవరి నెలలో కంకర కార్మికులకు రేట్లు పెంచమని అడగగా ససేమిరా పెంచమని కరాకండిగా చెప్పి కార్మికుల పొట్ట కొట్టే చర్యలు తీసుకున్నారని అన్నారు. యాజమాన్యం గ్రామంలోని పెద్ద క్రషర్ల దగ్గర కంకర తెచ్చుకుని కొనుగోలుచేసి వారి వ్యాపారం యధావిధిగా నడుపు కుంటున్నారని, ఫలితంగా కార్మికులు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యపై కర్నూలు రూరల్ సిఐ శ్రీనివాస్ రెడ్డికి వివరించగా స్పందించి యాజమాన్యంతో మాట్లాడి కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానన్నారు. గ్రామంలో బోర్ బ్లాస్టింగ్ చేయడం వలన ఇల్లు పడిపోవడానికి సిద్ధంగా ఉన్నాయని, చాలా ఇల్లు నెరలిచ్చాయని, బోరుఘాతాల వలన ప్రజల ప్రాణాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగే బోర్ బ్లాస్టింగులను తక్షణమే ఆపాలని లేనిపక్షంలో రాజకీయాలతో నిమిత్తం లేకుండా గ్రామ ప్రజలందరినీ ఒక తాటిపైకి తెచ్చి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కల్లూరు తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. తహాశీల్దార్ స్పందించి మైనింగ్ అధికారుల దృష్టికి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కంకర కార్మికులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


తహాశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న జి.రామకృష్ణ, తదితరులు


లక్ష్మీనగర్ వికాస్ పాఠశాలలో మాట్లాడుతున్న పోతుల నాగరాజు

అన్ని వర్గాల పక్షాన వాణి వినిపిస్తాం

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ అభ్యర్థి పోతుల నాగరాజు

కర్నూలు కార్పోరేషన్ : విద్యార్థి, యువజన, కార్మిక, కర్షక అన్ని వర్గాల ప్రజల పక్షాన శాసన మండలిలో మాట్లాడుతానని పచ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు అన్నారు. లక్ష్మీనగర్ వికాస్ పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో నాగరాజు మాట్లాడారు. మేధావులైన మీరు మీ అమూల్యమైన ఓటును నాకు వేసి గెలిపించినట్లయితే మీపక్షాన మాట్లాడి మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశం వేదికపై బిసి సంఘం నాయకులు శేషఫణి, ఎస్‌ఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు టి.నరసింహా, సోషల్ మీడియా నాయకులు ఎల్లగువేర, కర్నూలు చిల్డ్రన్స్ క్లబ్ కన్వీనర్ ఉమాదేవి, సిఐటియు నాయకులు వి.వెంకటేశ్వర్లు, రజకసంఘము నాయకులు శేషాద్రి, ఎస్ఎఫ్ ఐ నాయకులు సాయి, నరసింహ, భాస్కర్ ఉపాధ్యాయులు అరుణ, షెహనాజ్ సరస్వతి, గోవర్ధిని, సుజాత పొదుపు సంఘం నాయకులు నాగలక్ష్మి, స్వరూప, మెడికల్‌రెప్ నాయకులు చంద్రమోహన్, ఓబులేష్, తేజ, మధనగోపాల్, చారి, చందు, ఉపాధ్యాయులు, పట్టభద్ర ఓటర్లు పాల్గొన్నారు.

పోక్సో చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

పోక్సో చట్టం పకడ్బందీగా అమలు చేయాలని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. శుక్రవారం నగరంలోని మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ కర్నూలు పట్టణంలో వున్న సున్నపువీధిలో నివాసం ఉంటున్న ముస్లీమ్ మైనర్ బాలికను ఇంటి ఎదురుగా ఉన్న మైనర్ అబ్బాయి ఆ అమ్మాయి వెంటబడుతూ ప్రేమించమని పలుమార్లు వేధిస్తున్నారన్నారు. ఒకటవ పట్టణ పోలీసుస్టేషన్ సిఐ నిర్లక్ష్య వైఖరితో నిందితులకు కొమ్ముకాస్తున్నరన్నారు. బాలికపై హత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు మాల్యా దేవీబాయి, ఖాసీంబీ లు పాల్గొన్నారు.

నీటిఎద్దడి నివారణకు చర్యలు

- జడ్‌పిటిసి లింగప్ప - ఎంపిపి నెట్టి కంటెమ్మ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - హాలహర్వి



మాట్లాడుతున్న ఎంపిడిఒ ఆంథోని

వేసవి రానున్న నేపథ్యంలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని జడ్‌పిటిసి లింగన్న తెలిపారు. శుక్రవారం ఎంపిడిఒ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపిపి నెట్టికంటమ్మ ఆధ్వర్యంలో ఎంపిడిఒ ఆంథోని అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సజావుగా సాగింది. మండలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై చర్చించారు. ముందుగా వివిధ శాఖల పనితీరుపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి లింగన్న మాట్లాడారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు స్పెషల్ క్లాసులు పెట్టి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. మండలంలోని ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. పలు శాఖల అధికారులు వారి పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఇఒఆర్‌డి మల్లికార్జున, వైస్ ఎంపిపి నాగేష్ పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల్లో తనిఖీలు

ప్రజాశక్తి - చిప్పగిరి

చిప్పగిరిలోని గుంతకల్లుకు వెళ్లే రహదారిలో ఉన్న పెట్రోల్ బంకును శుక్రవారం తహశీల్దార్ లక్ష్మీనారాయణ తనిఖీ నిర్వహించారు. పెట్రోల్ బంకుల్లో నిబంధనల మేరకు ఉండాల్సిన సౌకర్యాలను, పెట్రోల్, డీజిల్ నాణ్యతను పరిశీలించారు. రికార్డులు, ధరలు పట్టి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెట్రోలు బంకుల్లో అసౌకర్యాలు, నాణ్యత, పరిమాణం తదితర వాటిపై 1970 నెంబర్‌కు లేదా స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. సీనియర్ అసిస్టెంట్ మధు స్వామి, విఆర్ఒ తిమ్మప్ప, పెట్రోల్ బంకు నిర్వాహకులు పాల్గొన్నారు. **మంత్రాలయం** మండలంలోని ఆయా గ్రామాల్లో గల పెట్రోల్ బంకులను తహశీల్దార్ చంద్రశేఖర్ తనిఖీ చేశారు. స్థానిక హెచ్‌పి పెట్రోల్ బంకును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని మాలపల్లి గ్రామంలో 1, మాధవరం గ్రామంలో 2, మంచాల గ్రామంలో 2 మొత్తం 5 పెట్రోల్ బంకులు ఉన్నాయని తెలిపారు. వాటిల్లో తనిఖీలు చేపట్టి లైసెన్స్‌లను, రికార్డులను, నాణ్యతను, స్టాకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వినియోగదారుల నుంచి ఫిర్యాదులు అందితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్ఐ ఆనంద్, విఆర్ఒలు భీమనగౌడు, పవన్ కుమార్ వర్మ, విఆర్ఎ నరసయ్య ఉన్నారు.

రాఘవేంద్రుని నిజ బృందావన దర్శనం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో రాఘవేంద్రుని నిజ బృందావన దర్శన భాగ్యం భక్తులకు కల్పించారు. శుక్రవారం ఏకాదశీ సందర్భంగా పూజారులు రాఘవేంద్రుని మూల బృందావనాన్ని నిర్మాల్యం చేసి తులసి అర్చనతో ఎలాంటి అలంకారమూ లేకుండా కాషాయి వస్త్రంతో తులసి మాలతో అలంకరించారు. పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు రాఘవేంద్రుని ఆరాధ్య దైవమైన మూల రాములకు విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం రాఘవేంద్రుని బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు ఇచ్చారు. ఏకాదశీ సందర్భంగా స్వామి వారికి నైవేద్య సమర్పణ లేకపోవడంతో భక్తులకు అన్నదానం, పరిమళ ప్రసాదం విక్రయం చేపట్టలేదు.

లబ్ధిదారులు ముందుకు రావాలి

- హౌసింగ్ పీడీ వెంకటరమణ - జగనన్న కాలనీ పరిశీలన

ప్రజాశక్తి - దేవనకొండ



గృహ నిర్మాణాల గురించి అడిగి తెలుసుకుంటున్న పీడీ

ఇంకా ఇల్లు కట్టించుకొని లబ్ధిదారులు ముందుకు రావాలని, ప్రభుత్వం గృహ నిర్మాణాలకు అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని హౌసింగ్ పీడీ వెంకటరమణ తెలిపారు. శుక్రవారం మండలంలోని తెర్నేకల్ గ్రామం జగనన్న హౌసింగ్ కాలనీలో లబ్ధిదారులు నిర్మించుకున్న గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెర్నేకల్ గ్రామానికి జగనన్న కాలనీ కింద 140 గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. ఇందులో 30 గృహ నిర్మాణాలు పూర్తి చేసుకున్నారన్నారు. ఆర్చి లెవెల్ 7, ఆర్ఎల్ 27, బేస్ మట్టం లెవెల్ 52 ఉన్నాయని తెలిపారు. సర్పంచి మొగతాల్ అరుణ్ కుమార్, హౌసింగ్ ఇఇ గురు ప్రసాద్, ఎఇ అనిరుధ్, పంచాయతీ కార్యదర్శి రాముడు, ఇంజినీర్ అసిస్టెంట్లు గోపాల్, మౌనిక, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, నీలకంఠేశ్వర్ నాయుడు, వైసిపి నాయకులు ఏసేపు నాగన్న, నరసప్ప పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై స్పందించే

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి



ఆస్పరిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



చిప్పగిరిలో అంగన్వాడీ, ఆశాలతో మాట్లాడుతున్న రాధాకృష్ణ



గోనెగండ్లలో మాట్లాడుతున్న ఆనంద్ బాబు

- సిఐటియు జిల్లా నాయకులు గౌస్‌దేశాయి

ప్రజాశక్తి - ఆస్పరి

ప్రజా సమస్యలపై స్పందించే ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని సిఐటియు జిల్లా నాయకులు డి.గౌస్‌దేశాయి కోరారు. శుక్రవారం ఆస్పరిలోని జడ్‌పిహెచ్, విజేత స్కూల్, నారాయణ, నోబుల్ స్కూల్, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుకు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజాసంఘాల నాయకులు హనుమంతు, బాలకృష్ణ, రంగస్వామి, మల్లేష్, రంగప్ప, మల్లి, మహానంది, రవి పాల్గొన్నారు. **దేవనకొండ**లోని అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణలో ప్రజా సంఘాల నాయకులు, పట్టభద్రులు, కాంగ్రెస్, జనసేన పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు గౌస్ దేశాయి మాట్లాడారు. ప్రజాసంఘాల నాయకులు వీర శేఖర్, నరసారావు, యూసుఫ్ బాష, జనసేన, కాంగ్రెస్ నాయకులు నాగరాజు, నందు, వీరేష్, మిరపకాయ శ్రీనివాసులు, అంగన్వాడీ నాయకులు జ్యోతి, విద్యార్థి సంఘాల నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు. **చిప్పగిరి** గోవిందప్ప ఆలయ ఆవరణలో సిఐటియు డివిజన్ నాయకులు కెపి.నారాయణ స్వామి ఆధ్వర్యంలో అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ మాట్లాడారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే శక్తి ఉన్న నాయకులను ఎన్నుకుందామని కోరారు. ప్రజా సమస్యలపై పోరాడే శక్తి ఉన్న పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని కోరారు. అంగన్వాడీ టీచర్లు రామ తులసి, పద్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **గోనెగండ్ల**లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్ బాబు మాట్లాడారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులకు 194 సంఘాలతో పాటు కాంగ్రెస్, జనసేన పార్టీలు సైతం మద్దతు తెలిపాయని అన్నారు. జనసేన నాయకులు గానిగ బాష, మాలిక్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.కరుణాకర్, ఎపిడబ్ల్యుజెఎఫ్ ఉపాధ్యక్షులు ఖాజా పాల్గొన్నారు. **పెద్దకడబూరు** మండలంలోని చిన్నతుంబళం, ఓంనగర్, బసలదొడ్డి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, వ్యకాస జిల్లా నాయకులు ఈ.తిక్కన్న, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జయరాజు, వ్యకాస మండల నాయకులు హనుమంతు, వెంకటేశులు, డివైఎఫ్ఐ నాయకులు పి.నాగిరెడ్డి, బాబు, రామాంజనేయులు మాట్లాడారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిని గెలిపించాలని కోరారు. నిత్యం ప్రజలు, కార్మిక, ఉద్యోగులు, రైతుల తరపున పోరాడే అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. **మంత్రాలయం** మండలం పరమాన్ దొడ్డి తండాలో ప్రచారం నిర్వహించారు. **నందవరం** మండలంలోని గురుజాల, రాయచోటి, పూలచింతల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, రైతు సంఘం జిల్లా నాయకులు దేవిపుత్ర, స్వామి దాసు పాల్గొన్నారు.



పెద్దకడబూరులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



నందవరంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జయమనోజ్‌రెడ్డి

లారీల యజమానులు, కార్మిక సమస్యలు పరిష్కరిస్తాం

- వైసిపి యువ నాయకులు జయమనోజ్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని లోకల్ లారీ యజమానులు, కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ, యువ నాయకులు జయ మనోజ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పాత ఓవర్ బ్రిడ్జి కింద మున్సిపాలిటీ స్థలంలో లోకల్ లారీ అసోసియేషన్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కొత్త కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత కొన్నేళ్లుగా ఓవర్ బ్రిడ్జి కింద లోకల్ లారీ అసోసియేషన్ కార్యాలయం ఏర్పాటు చేసుకుని లారీ యజమానులు, కార్మికులు కార్యకలాపాలు జరిపే వారని తెలిపారు. ఆ ప్రాంతంలో అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయడంతో ఆ కార్యాలయాన్ని తొలగించినట్లు చెప్పారు. కొత్తగా కార్యాలయం కోసం స్థలం కేటాయించాలని లారీ కార్మికులు, యజమానులు ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. ఆయన వెంటనే స్పందించి స్థలం కేటాయించారని చెప్పారు. ఆ ప్రాంతంలో లారీ అసోసియేషన్ కార్యాలయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైసిపి పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, మైనార్టీ నాయకులు బాషా పాల్గొన్నారు.

మాల రంగన్న మృతి తీరని లోటు

- నివాళులర్పించిన మాలమహానాడు నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మండలంలోని కడివెళ్ల గ్రామంలో మాల రంగన్న మృతి కలచి వేసిందని మాలమహానాడు రాయలసీమ అధ్యక్షులు రంగయ్య తెలిపారు. శుక్రవారం జిల్లా నాయకులు మల్లేష్ ఆధ్వర్యంలో రంగన్న మృతదేహానికి మాల మహానాడు రాయలసీమ గౌరవాధ్యక్షులు గడ్డం నాగమణి, రంగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు నాగేష్, పెద్దయ్య, నాగరాజు, కడివెళ్ల యూత్ బలరాం, రాముడు, నరసింహ పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా...

- ప్రతిభ హైస్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి - కౌతాళం

ఆనందం.. ఉల్లాసంతో ప్రతిభ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక ప్రతిభ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన వేడుకల్లో తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. యాజమాన్యం విద్యాభివృద్ధికి ప్రతిభ హైస్కూల్ చేస్తున్న కృషిని తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, సర్పంచి పాల్‌దినకర్, ఉరుకుంద ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మన్ చెన్న బసప్ప, వెంకటపతి రాజు, వైసిపి మండల నాయకులు దేశాయ్ ప్రహ్లాద చారి, దర్గా ధర్మకర్త మున్నా సాహెబ్ కొనియాడారు. గ్రామీణ ప్రాంతంలో నాణ్యమైన విద్యనందిస్తున్న యాజమాన్యం కృషిని అభినందించారు. అనంతరం ప్రతిభ హైస్కూల్ విద్యార్థులు నిర్వహించిన సామాజిక, సాంస్కృతిక, వివిధ పాటల నృత్యాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు హుషారుగా చేసిన డ్యాన్సులు అందరినీ ఆనందింపజేశాయి. అంతకుముందు పదో తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులను సన్మానించారు. ప్రతిభ హై స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాష, సెక్రటరీ మైనుద్దీన్, సలహాదారులు ఖాజా హుస్సేన్, లక్ష్మణ చారి, ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహశీల్దార్ రామేశ్వర్‌రెడ్డి



నృత్యం చేస్తున్న చిన్నారులు



నందవరం తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న విలేకరులు

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

- తహశీల్దార్‌కు విలేకరుల వినతి

ప్రజాశక్తి - నందవరం

కోడుమూరు విశాలాంధ్ర పత్రిక విలేకరి సతీష్‌పై దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని నందవరం ప్రెస్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో వారు మాట్లాడారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా విలేకరుల వ్యవస్థ నడుస్తోందని తెలిపారు. అవినీతిని బయటికి తీసి సంక్షేమాన్ని ప్రజలందరికీ అందేలా చూస్తున్న విలేకరులపై దాడులు చేయడం అన్యాయమన్నారు. అవినీతిని ప్రశ్నించే వార్త రాయడంతో విలేకరి సతీష్‌పై కొంతమంది దుండగులు దాడి చేశారని, వారిని వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపాలని కోరారు. లేకపోతే కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సీనియర్ పాత్రికేయులు ఉరుకుంద, సోమన్న, నరసింహారెడ్డి, విశ్వనాథ్, భీమశంకర్ పాల్గొన్నారు. **ఆస్పరి** తహశీల్దార్‌కు ఎపియుడబ్ల్యుజె మండల అధ్యక్షులు శ్రీను, కార్యదర్శి మురళీ, నాగన్నలు వినతిపత్రం అందజేశారు. పాత్రికేయులు డ్యానియేల్ వెంకటేష్, రూబీన్, లక్ష్మన్న పాల్గొన్నారు.

కాళ్లు, చేతులు కట్టేసి దళితుడిపై దాడి

- పరామర్శించిన మాలమహానాడు నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్ర మంత్రి గుమ్మనూరు జయరామ్ పేరు చెప్పి హెబ్బటం గ్రామంలో మాల వెంకటేష్‌ను పొలంలో చెట్టుకు కట్టేసి చితక బాదిన బోయ శివను అరెస్టు చేయాలని మాలమహానాడు రాష్ట్ర లీగల్ అడ్వయిజర్ చంద్రయ్య, జిల్లా అధ్యక్షులు జైభీమ్ సాయిరామ్, పట్టణ అధ్యక్షులు బొబ్బిలి నరేష్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆదోని ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాల వెంకటేష్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గతంలో మాల వెంకటేష్ పొలంలో మిర్చి పంట దొంగతనం జరిగిన విషయాన్ని గ్రామంలో అందరికీ తెలుసన్నారు. రోజూ పంట కాపలా కోసం వెళ్లే క్రమంలో పొలంలో ఒంటరిగా పని చేసుకుంటూ ఉన్న వ్యక్తిని పట్టుకుని చెట్టుకు కట్టేసి కాళ్లతో, చేతులతో తన్ని కర్రలతో చితక బాదారని తెలిపారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మాల వెంకటేష్‌కు ప్రాణ హాని ఉందని, బోయ కులానికి చెందిన శివ తండ్రి పెద్ద లక్ష్మయ్య, బోయ మల్లి తండ్రి బోయ లింగన్న, బోయ సవారప్ప తండ్రి పెద్ద లక్ష్మన్న, బోయ వెంకటేష్ తండ్రి లింగన్న, ఈరప్పపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదోని మండల అధ్యక్షులు నరేష్ కుమార్, వన్నూరప్ప, వెంకటరాముడు, మాలమహానాడు నాయకులు నాగరాజు, వీరేష్, యంకన్న, ఉమాపతి, నాగరాజు, సాగర్, లక్ష్మణ్ ఉన్నారు.

ఇషా నమాజ్ ఒకే సమయంలో పెట్టుకోవద్దు : ముస్లిం పెద్దలు

ప్రజాశక్తి - ఆదోని

రానున్న షబే బరాత్ (పెద్ద రాత్రి) రోజున రాత్రి ఇషా నమాజ్ ఒకే సమయంలో కాకుండా రాత్రి 9 నుంచి 11 గంటల మధ్యలో అనుకూలమైన సమయంలో జమాత్ పెట్టుకోవాలని ముస్లిం మత పెద్ద ఖాజీ సాబ్, ఖతీబ్ జునైద్, ముఫ్తి ఆసీఫుద్దీన్ ఖాద్రీ, సయ్యద్ మఖ్దూమ్‌లు పట్టణ, గ్రామాల్లో ఉన్న మసీదు మూతవల్లిలకు సూచించారు. శుక్రవారం వారు పట్టణంలోని కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గతంలో అందరూ రాత్రి 10 గంటలకు పెట్టుకునే వారని, ఒక వేళ ఎవరైనా ఆ సమయంలో చేరుకోకపోవడంతో ప్రార్థనకు దూరమయ్యేవారని తెలిపారు. వృద్ధులు కూడా అంత సమయం వరకు వేచి చూడాల్సి వచ్చేదని, సమయంలో మార్పులు చేస్తే అందరికీ అనుకూలంగా ఉండి ప్రజలకు మేలు చేసే విధంగా ఉంటుందని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలని, తమ పిల్లలను రాత్రి సమయంలో అనవసరంగా బయటకు తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత కూడా ఎవరికీ ఇబ్బంది కలిగించకుండా పోలీసు అధికారులకు సహకరించాలని కోరారు.

'వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ అజీమ్‌పై చర్యలు తీసుకోవాలి'

ప్రజాశక్తి - కోసిగి రూరల్

ముత్తావల్లి ఉత్తర్వులను రద్దు చేసి వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ అజీమ్‌పై చర్యలు తీసుకోవాలని సాతనూరు మసీదు వక్ఫ్ బోర్డు కమిటీ సభ్యులు నవాజ్, నజీర్ కోరారు. శుక్రవారం తహశీల్దార్ రుద్రగౌడ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలోని సాతనూరు గ్రామంలో వక్ఫ్ బోర్డుకు సంబంధించిన 70 ఎకరాల భూమిని ముస్లిం మత పెద్దల కమిటీ ఆధ్వర్యంలో 70 మంది సాగు చేసి మసీదు అభివృద్ధి కోసం కమిటీ కృషి చేస్తోందని తెలిపారు. ఇది జీర్ణించుకోలేని కొందరు రాజకీయ నాయకులను ఆశ్రయించడంతో వక్ఫ్ బోర్డు అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి మసీదు కమిటీకి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, నోటీసులు ఇవ్వకుండా, మసీదు కమిటీని రద్దు చేసి ముత్తావల్లి ఖాసీంకు ఉత్తర్వులు ఇవ్వడం అన్యాయమని చెప్పారు. ఉన్నతాధికారులు స్పందించి ముత్తావల్లి అజీమ్ ఉత్తరాలను రద్దు చేయాలని కోరారు.

యువతను ఓటు అడిగే హక్కు వైసిపికి లేదు

- ఎమ్మెల్సీ అభ్యర్థిగా భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలిపించండి
- టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం




మంత్రాలయంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి



ఎమ్మిగనూరులో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

జాబ్ క్యాలెండర్ అంటూ మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి యువతను ఓట్లు అడిగే హక్కు లేదని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. టిడిపి మద్దతుతో ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్న భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. శుక్రవారం స్థానిక శ్రీమఠం నిర్వహణలో ఉన్న పరిమళ విద్యానికేతన్‌లో పట్టభద్రులను కలుసుకుని ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. నాలుగేళ్ల పరిపాలనలో వైసిపి ప్రభుత్వం యువతకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. క్లస్టర్ ఇన్‌ఛార్జీ ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు భీమవరం నాగేశ్వరరావుతో కలిసి ఇంటింటికి తిరుగుతూ, పాఠశాలలో పట్టభద్రుల ఓటర్లను కలుసుకున్నారు. యువతకు మంచి జరగాలంటే టిడిపితోనే సాధ్యమని, జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో విఫలమయ్యారని విమర్శించారు. టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, మాధవరం కృష్ణమోహన్ రెడ్డి, ఎంపిటిసిలు వెంకటేష్, వట్టేప్పగారి నరసింహులు, మేకల నరసింహులు, హనుమంతు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఏబు, శివ పాల్గొన్నారు. **ఆదోని** టిడిపి కార్యాలయంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల టిడిపి అబ్జర్వర్, మాజీ ఎమ్మెల్యే నల్లకట్ల స్వామి దాసు మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా యువతను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఓటుతోనే పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. నాయకులు బుద్ధారెడ్డి, మారుతి నాయుడు, వెంకటేష్, సిద్ధార్థ నాయుడు, మల్లి, జగదీష్, లక్ష్మీనారాయణ, జయరాం, సుబ్బు, మాజీ కౌన్సిలర్ బాలాజీ, మండల అధ్యక్షులు బసవ, బసాపురం వెంకటేష్ చౌదరి, కృష్ణా రెడ్డి, వీరేష్ ఉన్నారు.

ఎమ్మిగనూరు : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్‌రెడ్డి కోరారు. మండలంలోని సోగనూరు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. గ్రామంలో గల పట్టభద్రులను కలిసి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. **హొళగుంద**లో టిడిపి ఎమ్మెల్సీ క్లస్టర్ ఇన్‌ఛార్జీ సవరసప్ప, మల్లికార్జున, సుధాకర్, గజ్జెహళ్లి గ్రామ యూనిట్ ఇన్‌ఛార్జీలు పూజారి రామలింగ, నబీ రసూల్, బొజ్జన్న, బాబూసాబ్, పంపాపతిలు ప్రచారం నిర్వహించారు.



ఆదోనిలో మాట్లాడుతున్న స్వామి దాసు

పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలి

- బీసీ నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి, ఎలక్ట్రిసిటీ ట్రూ అప్ చార్జీలను తొలగించాలని వక్తలు డిమాండ్ చేశారు. శుక్రవారం బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హోటల్ భీమాస్ రిసెప్షన్‌లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. 2014 వరకు రూ.410 ఉన్న గ్యాస్ ధరను 8 ఏళ్లలో 200 శాతం పెంచి, సామాన్యులపై బిజెపి భారాలు మోపిందని విమర్శించారు. పెరిగిన నిత్యావసర ధరలతో జీవనమే కష్టంగా ఉన్న పరిస్థితుల్లో గ్యాస్ ధర మరింత భారంగా మారిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచించి వెంటనే ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ట్రూ అప్ చార్జీల విషయం తెలియకుండా విద్యుత్ బిల్లులోనే కలుపుతున్నారని తెలిపారు. ట్రూ అప్ చార్జీలు, సర్ చార్జీలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసనలు చేపడతామని హెచ్చరించారు. బీసీ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు, తాలూకా అధ్యక్షులు మరియాని చెన్న బసప్ప, జిల్లా గౌరవాధ్యక్షులు పి.సాయి బాబా, డివిజన్ గౌరవ సలహాదారులు ధణాపురం శేషన్న, తాలూకా ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.షేక్షావలీ, పట్టణ అధ్యక్షులు డాక్టర్ వీరేష్, తాలూకా జనరల్ సెక్రటరీ రమేష్ ఆచారి, తాలూకా గౌరవ సలహాదారులు బి.రాముడు, బి.మల్లేశ్వరప్ప, వీరభద్ర, ఆలూరు కమిటీ మాజీ ఛైర్మన్ జయరాం గర్జప్ప పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

టిడిపి సీనియర్ నాయకులు నాగప్పకు బీవీ పరామర్శ

ఎమ్మిగనూరు : వయో భారంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న టిడిపి సీనియర్ నాయకులు ఎంబి.నాగప్పను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. శుక్రవారం పట్టణంలోని మనోజ్ ఆస్పత్రిలో పరామర్శించి, కుటుంబ సభ్యులతో ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. నాగప్ప ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులతో చర్చించారు. త్వరగా ఆరోగ్యంగా ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షించారు.



ఆస్పత్రిలో పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

- తాలూకా ఇన్‌ఛార్జీ రాజారెడ్డి, జడ్‌పిటిసి కిట్టు

ప్రజాశక్తి - దేవనకొండ

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ వైసిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రా రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్సీ తాలూకా ఇన్‌ఛార్జీ రాజారెడ్డి, జడ్‌పిటిసి కిట్టు కోరారు. శుక్రవారం దేవనకొండలో ప్రచారం నిర్వహించారు. ఎంపిడిఒ, తహశీల్దార్, ఎపిజిబి, గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ క్రాంతి పథం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రచారం చేశారు. అలాగే స్థానిక వైసిపి కార్యాలయంలో వైసిపి సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రా రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంవి.రామచంద్రా రెడ్డి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ మధుసూదన్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల కష్టపడాలని సూచించారు. వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున, నాయకులు నారాయణరెడ్డి, సర్పంచులు అరుణ్ కుమార్, సూర్య ప్రకాష్, వైసిపి నాయకులు ప్రతాప్, యూసుఫ్ బాష, నరసింహయ్య స్వామి, మీనిగ కృష్ణ, ఎల్‌కె.శ్రీనివాసులు, రామచంద్ర, కొత్తపేట బాబు, చంద్రన్న, రాఘవేంద్ర, రామాంజనేయులు, అలంకొండ రంగస్వామి, ఎంపిటిసిలు లక్ష్మీదేవి, రాముడు, సురేంద్ర పాల్గొన్నారు.

ఆర్‌బికెలో రిజిస్ట్రేషన్ చేయించుకుంటేనే ధాన్యం కొనుగోలు

- ఎఒ ఆనంద్

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యాన్ని ఇచ్చే రైతులందరూ ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో తప్పనిసరిగా నమోదు చేయించుకుంటేనే ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని ఎఒ ఆనంద్ తెలిపారు. శుక్రవారం నేమకల్లు, బిల్లోనా, కుందనగుర్తి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో ఈ-క్రాప్, ఈకేవైసీ పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయించేందుకు కృషి చేయాలని రైతు భరోసా సిబ్బందికి సూచించారు. చిప్పగిరిలో 17 శాతం ఈ-క్రాప్, ఈకేవైసీ చేయించుకోని వారున్నారన్నారు. అగ్రికల్చర్ అసిస్టెంట్లు రాకేష్, ప్రతాప్ నాయుడు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీవో

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి మబ్బు బాలస్వామి అధ్యక్షతన ఎంపీడీవో మధుసూదన రెడ్డి శుక్రవారం సాదాసీదాగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి జ్యోతి మాట్లాడుతూ మండలంలో 16 రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయని, వీటి ద్వారా 12 టన్నుల ఎరువులను రైతులకు పంపిణీ చేశామన్నారు. 40 లక్షలు సబ్సిడీ కింద రైతులకు వ్యవసాయ పనిముట్లను అందజేసినట్లు తెలిపారు. కొత్తగా 964 మంది రైతులకు రైతు భరోసా కింద బ్యాంకుల్లో మొత్తాన్ని జమ చేశామన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేస్తున్నామని పశువైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. పశువులకు వేసవిలో ఎక్కువ శాతం నీరు తాపాలన్నారు. మండలంలోని 6 గ్రామాల్లో 485 గృహాలు మంజూరయ్యాయని, 196 నిర్మాణంలో ఉన్నాయని హౌసింగ్ ఏఈ నాగరాజు తెలిపారు. వేసవిలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సూపర్వైజర్ యోగేశ్వరయ్య తెలిపారు. నల్లమల అడవుల్లో వన్యప్రాణులకు నీరు దొరకని సమయంలో గ్రామాల్లోకి వచ్చే అవకాశం ఉందని, ప్రజలు వాటికి హాని తలపెట్టకుండా ఉండాలని ఫారెస్ట్ సెక్షన్ అధికారి నాగరాజు తెలిపారు. అడవులకు నిప్పు పెట్టకుండా చూడాలని ఆయన కోరారు. సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రమోద్, పిఆర్ ఏఈ వెంకటరాముడు, ఈవోపీఆర్డి భాగ్యలక్ష్మి, ఉపాధి ఏపీవో ప్రతాప్, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి, హౌసింగ్ ఏఈ నాగరాజు, ఆయా శాఖల అధికారులు వారి వారి ప్రగతి నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. సమావేశంలో మండల నోడల్ అధికారి ఎడిఈ డాక్టర్ గిడ్డయ్య, ఏవో వరలక్ష్మి, ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పశువులకు వ్యాక్సిన్‌లు వేయించాలి

ప్రజాశక్తి - శిరివెళ్ల

మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల పాడి పరిశ్రమ రైతులు మూగ జీవాలకు వ్యాక్సిన్‌లు వేసుకోవాలని శిరివెళ్ల పశు వైద్య అధికారి ధస్తగిరి సూచించారు. మండల పరిధిలోని వెంకటేశ్వరపురం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి పట్ల పాడి రైతులకు అవగాన కల్పించి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువుల్లో గర్భస్రావం అవుతుందని పాడి పశువుల్లో పాల దిగుబడి పూర్తిగా తగ్గిపోతుందన్న అపోహను ప్రక్కన పెట్టి విలువైన వ్యాక్సిన్ లు మూగ జీవాలకు వేయించాలని డాక్టర్ దస్తగిరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



చెంచు గూడెలలో మౌలిక వసతులు కల్పించండి

- పథకాల లబ్ధి గిరిజనులకు అందించండి
- ప్రతి శాఖ నుండి ఒక అధికారిని కేటాయించండి
- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలోని 42 చెంచు గూడెంలలో తాగునీరు, పక్కా ఇళ్లు, విద్యుత్ తదితర మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఐటిడిఎ, సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో చెంచు గూడెంలలో అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 14 మండలాల్లోని 42 చెంచు గూడెంలలో నివశిస్తున్న 8,160 మంది గిరిజనులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. జల జీవన్ మిషన్ కింద నివాసముంటున్న 2103 కుటుంబాలకు ఇంటింటికి కొళాయి మంజూరు చేయాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా తాగునీటి వనరులను గుర్తించడంతో పాటు మరమ్మతులకు గురైన 8 బోర్లను వెంటనే రిపేర్లు చేయించాలన్నారు. జిఎస్ఎల్ఆర్, ఓఆర్ హెచ్ఎస్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయడంతో పాటు నీటిని క్లోరినేట్ చేసి సరఫరా చేయాలన్నారు. పైపులైన్లలో లీకేజీలు లేకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించాలన్నారు. రైతు భరోసా, చేయూత, ఆసరా, సున్నా వడ్డీ, వైయస్సార్ క్రాంతి పదం, స్వయం సహాయక బందాల బ్యాంకు లింకేజీ, వైయస్సార్ పెన్షన్ కానుక తదితర నవరత్న సంక్షేమ పథకాలన్నీ గ్రాస్ రూట్ లెవెల్లో పరిశీలించి సంక్షేమ పథకాల లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్ఓఎఫ్ఆర్ భూముల అభివృద్ధి, విద్యా, వైద్యం, జీవన భృతి తదితర అన్ని అంశాల్లో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి రెండు వారాల్లో సమర్పించాలని ఆదేశించారు. ప్రతి శాఖ నుండి ఒక అధికారిని కేటాయించి గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటు అందించేలా కృషి చేయాలన్నారు. గూడెంలలో రక్తహీనత గల స్త్రీలు, పోషక లోపాలున్న వ్యక్తులను గుర్తించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఒను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ, వడ దెబ్బపై అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

జిల్లాలో లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ హెచ్చరించారు. నంద్యాల జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో లింగానిర్ధారణ, వడ దెబ్బ తలగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై పోస్టర్‌ను జాయింట్ కలెక్టర్ నిశాంతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.వెంకటరమణతో కలిసి జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్

దురహంకార హత్యకేసు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి - పాణ్యం

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పరువు హత్య కేసులో మండలంలోని ఆలమూరు గ్రామంలో ముగ్గురు ముద్దాయిలను పాణ్యం పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో నంద్యాల డియస్‌పి మహేశ్వర్ రెడ్డి వివరాలు వెల్లడించారు. మృతురాలు తాత శివా రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసుల విచారణలో ఆలమూరు గ్రామానికి చెందిన సిద్దిరెడ్డి దేవేంద్ర రెడ్డి కూతురు ప్రసన్న భర్తతో సంసారానికి వెళ్ళటకు నిరాకరించింది. తన మాటకు విలువ ఇవ్వక ఎదురు మాటడుతున్నదుకు కోపంతో రెండు చేతులతో గొంతు పిసికి చంపి ఆ తరువాత శవంను బుగ్గ రామేశ్వర రెడ్డి, మల్లు జయ చంద్ర రెడ్డి, మల్లు రామ్ గోపాల్ రెడ్డి, సిద్దిరెడ్డీ ఉపేంద్ర రెడ్డి,పెద్ద వెంకటన్న ల సహాయంతో కారులో వేసుకొని గాజుల పల్లి గిద్దలూరు ఘాట్ రోడ్ పక్కన గల బొగద లోయ వద్దకు తీసుకొని వెళ్ళి ఎవరు గుర్తు పట్టకుండా ఆమె శవాన్ని కొడవలితో తల, మొండెం వేరు చేసి పడేశారు. ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేశారు. వారు ఉపయోగించిన కొడవలి,కారు,మోటార్ సైకిల్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఇంకా పరారీలో వున్న మల్లు జయ చంద్ర రెడ్డి, మల్లు గోపాల్ రెడ్డి,ఉపేంద్ర రెడ్డి కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి త్వరలో పట్టుకుంటామని డిఎస్‌పి తెలిపారు. నిందుతులను పట్టుకోవడంలో చొరవ చూపిన సి.ఐ.వెంకటేశ్వరరావు, యస్.ఐ సుధాకర్ రెడ్డిలను అభినందించారు.



ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - శిరివెళ్ల

కోడుమూరు పట్టణంలో విలేకరి సతీష్‌పై దాడి చేసిన ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ షేక్ మొహిద్దీన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఆళ్లగడ్డ తాలుకా జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఎస్.మల్లిఖార్జున రెడ్డి, తెలుగు విజయ భాస్కర్, సీనియర్ జర్నలిస్ట్ చింతల ఓబులేసు, ఉల్లి నాగేంద్ర, సాగర్ రెడ్డి, గంతి వెంకట సుబ్బయ్య, రహిమాన్ ఖాన్, వెలగటూరి వేంకట రమణ, విష్ణుమూర్తి, ఇతర జర్నలిస్టులు పాల్గొన్నారు. **పాములపాడు :** ఏపీడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి కోడుమూరు విశాలాంధ్ర రిపోర్టర్ సతీష్‌పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని పాములపాడు పాత్రికేయులు జీవి నాగయ్య, మల్లికార్జున శెట్టి, మౌలా ఉశేన్, ఖాజా, చంద్ర, షఫీ డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి డిప్యూటీ తహశీల్దార్ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విలేకరులపై దాడులు హేయమైన చర్యని, దాడి చేసిన వారిపై కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని వారు కోరారు.


శిరివెళ్లలో వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టు నాయకులు


పాములపాడులో వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టు నాయకులు

సజావుగా ఉరుసు ఉత్సవాలు జరగాలి

చాగలమర్రి : మండలంలోని పెద్ద వంగలి గ్రామంలోని శ్రీ హజరత్ దస్తగిరి స్వామి ఉరుసు ఉత్సవాలు సజావుగా జరగాలని ఆళ్లగడ్డ డిఎస్‌పి ఐ సుధాకర్ రెడ్డి దర్గా కమిటీ సభ్యులను, గ్రామ పెద్దలను కోరారు. శుక్రవారం ఆయన పెద్దవంగలి గ్రామంలోని దస్తగిరి స్వామి దర్గాను, అన్నదాన సత్రాన్ని , ఉరుసు వేడుకలు పురస్కరించుకొని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద దర్గా కమిటీ సభ్యులను గ్రామ పెద్దలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దర్గా కమిటీ సభ్యులందరూ ఐకమత్యంతో ఉరుసు ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. దర్గా కమిటీ అధ్యక్షులు ముల్లా లాలు సాహెబ్, గ్రామ సర్పంచ్ బంగారు షరీఫ్, చాగలమర్రి ఎస్సై రమణయ్య, గ్రామ సర్పంచ్ బంగారు షరీఫ్, మాజీ సర్పంచ్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తర్తూరులో శనగ కొనుగోలు కేంద్రం ఏర్పాటు

జూపాడుబంగ్లా: మండల పరిధిలోని తర్తూరు గ్రామంలో శుక్రవారం శనగ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణా రెడ్డి, గ్రామ సర్పంచ్ నాగి రెడ్డిలు కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులు నమోదు చేసుకొని అమ్ముకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండ్లెం, పారుమంచల, తరిగోపుల గ్రామాల్లో కూడా శనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో రైతులు, పీఏసీఎస్ సీఈవో రబ్బానీ, వీహెచ్ఏ సౌమ్యా , ఎంపీఈవో సౌజన్య పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక దస్తగిరి స్వామి ఉరుసు

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోన పెద్ద వంగలి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ హజరత్ దస్తగిరి స్వామి ఉరుసు మతసామరస్యానికి ప్రతీక. ఈ ఉత్సవాలను కులమతాలకు అతీతంగా ఐక్యమత్యంతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం పూర్వం నుండి ఆనవాయితీగా వస్తోంది. నంద్యాల, కర్నూలు, కడప, జిల్లాల నుండే కాక రాష్ట్రంలోని నలుమూలల నుండి భక్తులు ఉరుసు ఉత్సవాలకు హాజరై స్వామికి తమ మొక్కులను తీర్చుకొని వెళుతుంటారు. ఉత్సవాలను ప్రజల సహాయ సహకారా లతో ఏడాది కూడా ఎంతో వైభవంగా జరుగుతున్నట్లు స్వామి కమిటీ అధ్యక్షులు ముల్లా లాలూ సాహెబ్ బుధవారం తెలిపారు.



రైతు భరోసా కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి- సి బెళగల్

మండలంలోని చింతమాను పల్లెలో ఎఒ మల్లేష్ కుమార్ శుక్రవారం రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇక్కడే సిబ్బంది హాజరు పరిశీలించి రైతుల సలహా మండలితో సమీక్షించారు. అలాగే వ్యవసాయ పథకాలపై రైతులకు అవగాహన కల్పించి అందుబాటులో ఉండాలని సిబ్బందితో అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మహానంది, రాఘవేంద్ర, మద్దిలేటి,తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని పోస్టర్లు

ప్రజాశక్తి-తుగ్గలి

పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజును ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించాలని కోరుతూ మండల కేంద్రమైన తుగ్గలిలో శుక్రవారం వాల్ పోస్టర్లను సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు, రైతు సంఘం నాయకులు కొండారెడ్డి ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను అతికించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిడిఎఫ్ అభ్యర్థి విజయానికి పట్టుభద్రులు కృషి చేయాలన్నారు. పోతుల నాగరాజు ఎమ్మెల్సీ అభ్యర్థి గెలిస్తే ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతారన్నారు. ఇప్పటికే జనసేన, కాంగ్రెస్ పూర్తి మద్దతు ప్రకటించారు. పట్టుభద్రులు ఆలోచించి పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయం ద్వారా గ్రామాలు అభివృద్ధి

ప్రజాశక్తి-తుగ్గలి

సచివాలయానికి ద్వారానే గ్రామాలు పూర్తిగా అభివృద్ధి జరుగుతుందని పెండెకల్లు సచివాలయం కన్వీనర్ అట్లా బసిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయాలు గ్రామాలలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. అదేవిధంగా పత్తికొండ శాసనసభ్యులు శ్రీదేవి తుగ్గలి మద్దికేర పత్తికొండ క్రిష్ణగిరి వెల్దుర్తి తదితర మండలాల్లో వివిధ అభివద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. ఆ అభివృద్ధి చేసిన పనులే మరల ఎమ్మెల్యేగా ఆమెని గెలిపిస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రజల కోసం అహర్నిశలు ఎమ్మెల్యే శ్రీదేవి కష్టపడుతుందన్నారు. గడపగడపలో ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారు.

జీవవైవిధ్య సంరక్షణపై రాష్ట్రస్థాయి సెమినార్

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్ర విభాగం అధ్వర్యంలో జీవవైవిధ్య సంరక్షణపై రాష్ట్రస్థాయి సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాధురి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి వృక్ష శాస్త్ర అధిపతి డాక్టర్ సుబ్బయ్య సమన్వయకర్త గా, వృక్షశాస్త్ర అధ్యాపకులు సోమశేఖర్ సహాయ సమన్వయకర్త గా వ్యవహరించారు. ఈ సెమినార్ కార్యక్రమానికి అనంతపురం శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ వృక్షశాస్త్ర అధిపతి ప్రొఫెసర్ బి. రవి ప్రసాద్ రావు పాల్గొని ప్రసంగించారు. జీవవైవిధ్య సంరక్షణ ప్రతి మానవుడు అత్యంత ముఖ్యమైన అంశంగా భావించాలి. మానవుని కంటే అన్ని జాతులు ముందే ఈ ప్రపంచంలో మనుగడ సాగిస్తున్నాయి కానీ ఈరోజులో మానవుడు అన్ని వృక్ష జంతువుల మనుగడను విచ్చిన్నం చేస్తున్నాడన్నారు. వృక్ష జంతు వైవిధ్యత మీదనే మనుషులు వాళ్ళ ఆహారం, ఔషధాల కోసం ఆధారపడి ఉన్నారు. మానవుడు ఉచితంగా మొక్కల నుండి ఆక్సిజన్‌ను పొందుతున్నారు. ప్రస్తుత భూ వేడిమిని తగ్గించేందుకు మొక్కల మీదనే ఆధారపడి ఉన్నాడు. కాబట్టి మానవ జాతి యావత్తు మొక్కలు పరిరక్షణకు నడుము కట్టాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఎసి కోఆర్డినేటర్ ఉస్మాన్ అహ్మద్, ఆంగ్ల అధ్యాపకురాలు షబానా, కళాశాల అధ్యాపకులు, కర్నూలు జిల్లా వివిధ ప్రభుత్వ ప్రైవేట్ డిగ్రీ కళాశాల నుండి విచ్చేసిన వక్షశాస్త్ర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. జీవవైవిధ్య సంరక్షణపై వివిధ కళాశాలల నుండి విచ్చేసిన అధ్యాపకులు స్వప్నశ్రీ, షాలి సాహెబ్,, ఖాదర్ భాషా, వినోలియ కుమారి, చంద్రమోహన్, మొదలగువారు ప్రసంగించారు. విద్యార్థులు గాయత్రి, హర్షిణి, రక్షిత, ఆయేషా,సైఫ్, వరుణ్, వెంకటేష్ పోస్టర్లు ప్రదర్శించారు. కార్యక్రమం చివరిలో ముఖ్య వక్త ప్రొఫెసర్ రవి ప్రసాద్ రావు ఘనంగా సత్కరించారు.


ప్రొఫెసర్ రవిప్రసాద్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి తరుపున ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని తెలుగుదేశం పార్టీ కర్నూలు మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ నాయుడు నాయకత్వంలో శుక్రవారం ఈరోజు శుక్రవారం దిగువపాడు, గార్గేయపురం, నందనపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని మిలిటరీ కాలనీ, లాలోని గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదేవిధంగా స్థానికంగా ఉన్న రెండు బ్యాంకులను ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సచివాలయాలు, ప్రాథమిక పాఠశాలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టభద్ర ఓటర్లను కలిసి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దిగువపాడు గ్రామానికి చెందిన కె. హర్షవర్ధన్ రెడ్డి, విష్ణు రెడ్డి (బాబ్జి), పి సలాం ఖాన్, బి లక్ష్మీ రెడ్డి, గార్గేపురం తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు డి. సోఫీబెగ్, గంగారం, ఆర్ భాస్కర్, రామోజీ, కర్నూలు పార్లమెంటు టిడిపి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎం.సయ్యద్, కర్నూలు మండల మైనార్టీ సెల్ నాయకులు బషీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కలవరపెడుతున్న ఊబకాయం

నేడు అంతర్జాతీయ ఊబకాయ దినోత్సవం
మెడికల్ కన్సల్టెంట్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ నవీన్ కుమార్

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

మితిమీరిన ఆహారపు అలవాట్లతో ఊబకాయం వస్తుంది. ప్రపంచంలో దీని వల్ల అనేక మంది ఇబ్బంది పడుతున్నారు. ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం మార్చి 4న అంతర్జాతీయ ఊబకాయ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. కర్నూలు కిమ్స్ ఆస్పత్రి వైద్యులు మెడికల్ కన్సల్టెంట్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ నవీన్ కుమార్ మాటల్లో....

ఇటీవల వచ్చిన నివేదికల ప్రకారం 2020 నాటికి ప్రతి పది మందిలో ఇద్దరు, 2030 వచ్చేనాటికి ప్రతి పదిమందిలో ఐదుగురు ఊబకాయం సమస్యతో బాధపడుతారని వివిధ సర్వేలు చెబుతున్నాయి. మారుతున్న జీవన శైలిలో భాగంగా సరైన ఆహార నియమాలు పాటించలేక జంక్ ఫుడ్ల వల్ల శరీరంలో అవసరానికి మించి కొవ్వు చేరి ఆరోగ్యానికి హాని చేసే ఒక వ్యాధినే ఊబకాయంగా పిలుస్తారు. దీనినే స్థూలకాయం అని కూడా అంటారు. మోతాదుకు మించి ఆహారం తీసుకోవడం, సరైన వ్యాయామం లేకపోవడం, ధూమపాన వ్యసనం, ఒత్తిళ్లు, కొన్నిసార్లు వారసత్వం వల్ల కూడా దీనిబారిన పడొచ్చు. అంటే ఒక వ్యక్తి తన ఎత్తు, వయస్సుకు తగ్గట్లుగా ఉండాల్సిన బరువుకు మించితే దీనిని అనారోగ్య సమస్యగా గుర్తించవచ్చు. ఊబకాయం వల్ల గుండెకు సంబంధించిన వ్యాధులు, మధుమేహం, నిద్రలో సరిగా ఊపిరి తీసుకోలేకపోవడం (గురక), కీళ్లకు సంబంధించిన వ్యాధులు, కొన్ని రకాలైన కేన్సర్ లాంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. శరీరంలో అధిక కొవ్వు పెరగడం అంతిమంగా హృదయంపై ప్రభావం చూపనుంది. ఉదయం, సాయంత్రం వేళ కచ్చితంగా కొంత సమయం వ్యాయామం చేయాలని, చెమట పట్టేలా నడవడం, పరిగెత్తడం ద్వారా కొవ్వు కరిగించవచ్చు.



జంక్ ఫుడ్ ప్రభావం....

అధిక కేలరీలు కలిగి ఉండే ఆహారంగా చెప్పుకునే జంక్‌ఫుడ్ ప్రభావం పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పెద్దల పరిస్థితీ అంతే. సాచ్యురేటెడ్ కొవ్వులు, ఉప్పు, పంచదార పాళ్లు మోతాదుకు మించి ఉండే చిరుతిళ్లు తినడం ప్రమాదకరం. అంటే బర్గర్, పిజా, ఫ్రెంచి ఫ్రైస్, కేకులు, నూడిల్స్, చిప్స్, తీపి ఉండలు, పంచదార పెట్టిన సీరల్స్, ఫ్రైడ్, ఫాస్ట్ ఫుడ్, కార్బొనేటెడ్ డ్రింక్స్, రెడిమేడ్ కూల్ డ్రింక్స్ లాంటివి జంక్ ఫుడ్‌గానే చెప్పొచ్చు. ఇంకా మసలా చాట్, పకోడీలు, బజ్జీలు, టమోటో కెచప్, వెన్నతో కూడిన కేకులు, చాక్లెట్ డింగ్ , డాంగ్స్ లాంటివి కూడా ఎక్కువ తీసుకోవద్దు.

మోతాదుకు మించి తినొద్దు

పిల్లలు టివి ముందు కూర్చొని చిరుతిళ్లు ఎక్కువగా తింటుంటారు. ఈ పద్ధతిని మాన్పించాలి. పెద్దలు వ్యాయామం చేయాలి. శారీరక శ్రమ ఖచ్చితంగా ఉండాలి. 2030 నాటికి భారతదేశంలో 2.7 కోట్ల మంది పిల్లల్లో ఊబకాయం వచ్చే అవకాశం ఉందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. అలాగే కౌమర దశ పైబడిన వయసుల వారు 5 కోట్ల మందికి ఊబకాయంతో బాధపడుతారని నివేదికలు చెబుతున్నాయి.

మంచి ఆరోగ్యం కోసం.... ఆరోగ్యకరమైన పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు, ఫైబర్ ఉన్న పదార్థాలు తినాలి. మాంసాహారం, ధూమపానం, మద్యపానం అలవాట్లు మానాలి.



శనగ పంట కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-పత్తికొండ

శనగ పంటను తక్కువ ధరకు అమ్ముకోవద్దని రైతులకు మండల వ్యవసాయ అధికారి వెంకట్ రాముడు సూచించారు. పత్తికొండ మండలం దూదే కొండ గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో పప్పు శనగ పంట కొనుగోలు కేంద్రాన్ని పత్తికొండ వ్యవసాయ అధికారి వెంకట్ రాముడు శుక్రవారం ప్రారంభించారు. రబీ సీజన్లో శనగ పంటను ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రూ.5230 రైతు భరోసా కేంద్రాల్లో కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. రైతులు తమ పాసు పుస్తకాలు, ఆధార్ కార్డు బ్యాంకు బుక్, జిరాక్స్ తీసుకొని రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో విస్తరణాధికారి రియాజ్ బాష, కెడిసిఎంఎస్ మురళి మళ్లీ , విహెచ్ఎ వాణి కుమారి సూర్యప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముదురుతున్న వివాదం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

హైకోర్టులో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులపై నగర పాలక సుపరింటెండెంట్ ప్రసాద్ గౌడ్ వేసిన కేసులో కౌంటర్ అఫిడేవేట్ దాఖలు చేయాలని , ఈ విషయాలపై పూర్తి అవగాహన ఉన్న ఒక సీనియర్ అధికారిని ప్రభుత్వ ప్లీడర్‌కు అటాచ్ చేయాలని మునిసిపల్ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వై.శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు.

ఐఎఎస్ఇ కళాశాల ప్రిన్సిపల్ గా వివి సుబ్రహ్మణ్య కుమార్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూల్ నగరంలోని బి క్యాంపులో ఉన్న ఐఏఎస్ఈ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ గా సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివి సుబ్రహ్మణ్య కుమార్ నియమితులయ్యారు. గతంలో ప్రిన్సిపల్‌గా వ్యవహరించిన వై.రాఘవరెడ్డి బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఇన్చార్జి ప్రిన్సిపల్‌గా సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపల్‌కు అప్పగించారు. ఈ కళాశాలను పాఠశాల విద్యాశాఖ నుండి ఉన్నత విద్యాశాఖకు ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటారని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు అధ్యాపకులతో ప్రత్యేకంగా సమావేశం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

నేడు కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం శనివారం నిర్వహించినట్లు డిసిసి అధ్యక్షుడు సుధాకర్ బాబు ఓ ప్రకటనలో శుక్రవారం పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిసిసి నాయకులు ఇతర సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

13న పాఠశాలలకు సెలవు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల 13న శాసనమండలి ఎన్నికల పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో అన్ని యాజమాన్య పాఠశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులను జారీ చేశారు. ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను కూడా మంజూరు చేయనున్నట్లు ఆయన ఉత్తర్వులల్లో పేర్కొన్నారు.



మహిళలే అధికం

- పట్టభద్రుల్లో 56.54 శాతం మహిళా ఓటర్లు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ సాగుతోంది. ఇప్పటికే పోటీలో నిలిచే అభ్యర్థుల జాబితా ఖరారు కావడంతో అభ్యర్థులు ప్రచారం మునిగిపోయారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి ఉమ్మడి కర్నూలు జిల్లాలో 1,178 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో మహిళలే అధికంగా ఉన్నారు. ఉమ్మడి జిల్లాలోని పట్టభద్ర ఓటర్లలో 512 మంది పురుషులు, 666 మంది మహిళలు ఉన్నారు. అన్ని రెవెన్యూ డివిజన్లలోనూ పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉంది. మొత్తం ఓటర్లలో అత్యధికంగా ఆత్మకూరు రెవెన్యూ డివిజన్‌లో 268 మంది ఓటర్లు ఉండగా అత్యల్పంగా పత్తికొండ రెవెన్యూ డివిజన్‌లో 144 మంది ఓటర్లు ఉన్నారు. పురుష ఓటర్లకు సంబంధించి అత్యధికంగా నంద్యాల డివిజన్‌లో 111 మంది ఉండగా అత్యల్పంగా పత్తికొండ డివిజన్‌లో 63 మంది ఉన్నారు. మహిళా ఓటర్లకు సంబంధించి అత్యధికంగా ఆదోని డివిజన్‌లో 154 మంది ఉండగా అత్యల్పంగా పత్తికొండ డివిజన్‌లో 81 మంది ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో ఇతర ఓటర్లు ఒక్కరు కూడా లేరు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ కోసం కర్నూలు జిల్లాలో 66 పోలింగ్ కేంద్రాలను, నంద్యాల జిల్లాలో 56 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

డివిజన్ వారీగా పట్టభద్ర ఓటర్లు ఇలా..

డివిజన్	పురుషులు	స్త్రీలు	మొత్తం
ఆదోని	105	154	259
పత్తికొండ	63	81	144
కర్నూలు	87	104	191
డోన్	75	96	171
నంద్యాల	111	137	248
ఆత్మకూరు	71	94	268
మొత్తం	**512**	**666**	**1178**

మండుతున్న ఎండలు..

- పెరిగి పోతున్న ఉష్ణోగ్రతలు
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యాధికారులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో రోజు రోజుకు ఎండలు పెరుగుతున్నాయి. ఏప్రిల్ నెలలో ఉండాల్సిన ఎండలు ఇప్పుడే ఉండడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. శుక్రవారం 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వేసవిలో అధిక ఉష్ణోగ్రత, వేడి గాలులు కారణంగా వడ దెబ్బ (సన్ స్ట్రోక్) తగిలే ప్రమాదం ఉన్నందున ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వడ దెబ్బ (సన్ స్ట్రోక్), డిహైడ్రేషన్ సాధారణంగా వచ్చే ఇబ్బందులు. సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకమే. కాబట్టి ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు ఎండ వేడిమిని తట్టుకునే దుస్తులు ధరించాలి. గొడుగు వెంట తీసుకెళ్లాలి. తలకు తప్పకుండా టోపీ ధరించాలి. వడ దెబ్బ తగిలితే ఆ వ్యక్తిలో చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, పెదిమలు ఎండిపోయి, నోరు పిడచకట్టుకపోవడం, వణుకు పుట్టడం, మగత నిద్ర లేదా కలవరింతలు, ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితి రావడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యాశాఖాధికారులు పేర్కొంటున్నారు.

వడదెబ్బ తగిలినప్పుడు తీసుకోవాల్సినవి...చేయల్సినవి..

నీరు, పళ్ల రసాలు, కొబ్బరినీళ్ళు, మజ్జిగ, ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. లేతవర్ణం కల తేలికైన కాటన్ దుస్తులు ధరించాలి. రోజుకు కనీసం 15 గ్లాసుల నీళ్ళు తాగాలి. పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. రెండు పూట్ల స్నానం చేయాలి.

చేయకూడనివి : మండు వేసవిలో మధ్యాహ్నం 12 నుండి 4 గంగటల వరకు ఎక్కువగా తిరగరాదు. రోడ్ల మీద అమ్మే చల్లని, రంగు పానీయాలు తాగరాదు. కలుషిత ఆహారం తినరాదు. మాంసాహారం తగ్గించాలి. మద్యం సేవించరాదు. భోజనం మితంగా చేయాలి. ఎండవేళ ఇంటి పట్టునే ఉండాలి.

ప్రథమ చికిత్స : వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ ప్రదేశానికి చేర్చాలి. చల్లని నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరం తుడవాలి. శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చే వరకు ఇలా చేస్తుండాలి. చల్లని గాలి తగిలేలా ఉండాలి. వీలయినంత త్వరగా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి.

బయట తిరగరాదు



మధ్యాహ్నం 12 తర్వాత ప్రజలు రోడ్ల పైన ఎక్కువగా తిరగకూడదు. అవసరమైతేనే బయట తిరగాలి. లేకుంటే సాయంత్రం 4 గంటల తరువాత బయటకు రావాలి.

- డాక్టర్ వి. వెంకటరమణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.

రీసర్వేను పకడ్బందీగా చేపట్టండి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష పథకం కింద రీ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టి రెవెన్యూ రికార్డుల మేరకు నాణ్యతతో భూ వివాదాలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ అన్ని మండలాల తహశీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో పిఓఎల్ఆర్ రీ సర్వే, ఎమ్మెల్సీ ఎన్నికలు, భూసేకరణ, ఇళ్ల పట్టాలు, కోర్టు కేసుల సత్వర పరిష్కారం తదితర రెవిన్యూ అంశాలపై జాయింట్ కలెక్టర్ టి.నిశాంతితో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఓఎల్ఆర్ కింద చేపట్టిన సర్వేలో నాణ్యత ప్రమాణాలు పాటించి రీసర్వే కార్యక్రమాన్ని పక్కాగా పకడ్బందీగా చేపట్టాలన్నారు. నిర్దేశిత సమయంలోగా సర్వే పూర్తిచేయాలని ఆదేశించారు. బనగానపల్లి, కోవెలకుంట్ల, గోస్పాడు, చాగలమర్రి, నందికొట్కూరు తదితర అన్ని మండలాలు పిఓఎల్ఆర్ సర్వే పెండింగులో వుందని త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వెబ్ ల్యాండ్, ఆర్ఓఆర్‌లో ఉన్న భూముల విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న భూముల విస్తీర్ణానికి తేడాలున్నట్లు పత్రికల్లో ప్రతికూల వార్తలు వస్తున్నాయని, ఈ నేపథ్యంలో సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో నిశితంగా పరిశీలించి సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 7వ తేదీ సాయంత్రంలోగా ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీవోలు శ్రీనివాసులు, వెంకట్ రెడ్డి, ఎం.దాసు, అన్ని మండలాల తహశీల్దార్లు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత

జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి తెలిపారు. పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవెన్స్ డే నిర్వహించారు. జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లు, ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, తగిన పరిష్కారం చూపుతామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో డిపిఒ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నిజాముద్దీన్, డిపిఒ సూపరింటెండెంట్ ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు.



పోలీసు సిబ్బంది నుండి వినతులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పి

19 నుండి ఉగాది మహోత్సవాలు

ప్రజాశక్తి - శ్రీశైలం



మాట్లాడుతున్న శ్రీశైలం ఇఒ లవన్న

ఉగాది పర్వ దినాన్ని పురస్కరించుకుని ఈ నెల 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఉగాది మహోత్సవాలు శ్రీశైల క్షేత్రంలో ఘనంగా జరగనున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని చేయవలసిన ఏర్పాట్లపై శుక్రవారం నాడు దేవస్థానం కార్య నిర్వహణ అధికారి లవన్న సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుపై పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం యూనిట్ శెక్షణ అధికారులతో పాటు స్థానిక తహసిల్దార్ రాజేంద్ర సింగ్ ,స్థానిక సీఐ దివాకర్ రెడ్డి, స్థానిక ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి సోమశేఖరయ్య దేవస్థానం వైద్యశాల వైద్యఅధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ కర్ణాటక, మహారాష్ట్రాల నుండి కాక ఇతర రాష్ట్రాల నుండిగా కూడా భక్తులు అధిక సంఖ్యలో శ్రీశైలం చేరుకుంటారని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని కోణాల నుండి తగు జాగ్రత్తలు విధాల చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాలినడకలో వచ్చే భక్తులకు సేద తీరేందుకు అన్ని వసతులు కల్పించాలన్నారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు మంచినీరు, అల్పాహారం, ఉదయం పాలు అందించాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు తగిన విషయం తెలుసుకునేందుకు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. స్వామి అమ్మ వాళ్లకు ఉత్సవాలలో ప్రత్యేక అలంకరణకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఉద్యానవన విభాగాన్ని ఆదేశించారు. క్షేత్రంలోని పూర్తి సమాచారం తెలుసుకునేందుకు సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

పెంచిన గ్యాస్ ధర తగ్గించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్
- నంద్యాలలో కట్టెల మోపు, గ్యాస్ సిలీండర్లతో వినూత్న ధర్నా

ప్రజాశక్తి - నంద్యాల

పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని బాబు జగజీవన్ రావ్ సర్కిల్‌లో వంట గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో వినూత్నంగా గ్యాస్ సిలిండర్లు పెట్టుకొని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు డి.లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదలను నాశనం చేయడానికి అధికారంలోకి వచ్చిందని, అందుకే భారాల మీద భారాలు వేస్తూ, ఆదాని, అంబానీలకు దోచిపెడుతుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు వంట గ్యాస్ ధర రూ.414 ఉండేది, ఇప్పుడు రూ.1200లకు చేరిందన్నారు. ఈశాన్య రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే గ్యాస్ సిలిండర్ ధరను భారీ ఎత్తున పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందన్నారు. గతంలో ఈస్ట్ ఇండియా కంపెనీ వారు మన దేశాన్ని 200 సంవత్సరాలు పరిపాలించి దోచుకుపోతే ఇప్పుడు మోడీ ప్రభుత్వం హయాంలో నార్త్ ఇండియా కంపెనీ వారు ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చే ఉచిత బియ్యం వండుకొని తినాలంటే పేదలు 1200 రూపాయలు పెట్టి గ్యాస్ సిలిండర్ కొనుక్కోవాల్సిన దుస్థితి ఈ దేశంలో ఉందన్నారు. రాబోయే కాలంలో మోడీ ప్రభుత్వాన్ని కచ్చితంగా ప్రజలు గద్దె దింపుతారన్నారు. ఈశాన్య రాష్ట్రాల ఎన్నికలకు ముందు పెట్రో ఉత్పత్తుల ధరలను స్థిరంగా ఉంచి, ఆ తర్వాత భారీగా పెంచడం గతంలో చూసామని, వరుసగా వివిధ రాష్ట్రాల ఎన్నికల పుణ్యమా కొన్ని నెలలుగా స్థిరంగా ఉన్న గ్యాస్ సిలిండర్ ధరలను కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఒకేసారి పెంచడం బాధాకరమన్నారు. తక్షణమే గ్యాస్ ధర, అన్ని రకాల ధరలు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు, సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట లింగం, నాయకులు ఓ.లక్ష్మణ్, శివ, మరియమ్మ , తిరుపాలమ్మ, వెంకటేశ్వర్లు, మధు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. **మహానంది :** పెంచిన వంట గ్యాస్ ధరను ఉపసంహరించుకోవాలని వ్యకాసం మండల అధ్యక్షులు కోటకొండ భాష డిమాండ్ చేశారు. మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని గుండంపాడు రస్తా వద్ద వ్యకాసం ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. సిపిఎం మండల నాయకులు మద్దిలేటి, రమణ, నాగార్జున, రసూల్ తదితరులు పాల్గొన్నారు.



కట్టెల మోపు, గ్యాస్ సిలీండర్లతో ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు, స్థానిక మహిళలు



వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున ప్రచారం

ప్రజాశక్తి - శిరివెళ్ళ

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని పార్టీ సీనియర్ నేత బసాపురం అబ్దుల్ సలాం, మాజీ జడ్పిటిసి నాయక్ నజీర్ అధ్వర్యంలో శిరివెళ్ల మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాయక్ దిల్షాద్ ముజఫర్ హుస్సేన్, ఎంపిపి నాయక్ మహమ్మద్ వసీం, శిరివెళ్ల మేజర్ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ బసాపురం ఇంతియాజ్ పాల్గొన్నారు. **మహానంది :** వైసిపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని జడ్పిటిసి కెవిఆర్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు జెడ్పిటిసి కేవీఆర్ మహేశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు బి. నాగేశ్వర్ రెడ్డి కరపత్రాలను పంపిణీ చేశారు.

శ్రీశైల దేవస్థానానికి బ్యాటరీ కార్లు విరాళం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల దేవస్థానానికి రెండు బ్యాటరీ కారులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విరాళంగా అందజేశారు. బయలు వీరభద్రస్వామి ఆల యం వద్ద రెండు బ్యాటరీ కార్లకు ప్రత్యేక పూజలను నిర్వహించిన అనం తరం కార్యనిర్వహణాధికారి ఎస్. లవన్నకు అందజేశారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థమై యూనియన్ బ్యాంకు తరుపున ఈ బ్యాటరీ కార్లను అందజేసినట్లు డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ నవనీత్ కుమార్ తెలిపారు. రెండు బ్యాటరీ కార్ల విలువ రూ. 11 లక్షలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఫణిధర ప్రసాద్, పర్యవేక్షకులు అయ్యన్న, కర్నూలు రీజినల్ కార్యాలయం అధికారి ప్రశాంత్ దేశాయ్, కర్నూలు యూనియన్ బ్యాంకు సిబ్బంది వి. జగన్‌మోహన్ రెడ్డి, మహేశ్వరస్వామి, శ్రీశైలం బ్రాంచ్ మేనేజర్ మోహన్‌రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బ్యాటరీ కార్లు విరాళంగా అందజేస్తున్న దృశ్యం

మోహిని అలంకారంలో ప్రహ్లాద వరదుడు

- పీఠాధిపతి ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్సీ గంగుల

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

అహోబిలం బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రహ్లాద వరద స్వామి మోహిని అలంకారంలో భక్తులకు దర్శమనిచ్చారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం వేగువజామునే దిగువ అహోబిలంలో ప్రహ్లాద వరద స్వామిని మోహిని అలంకారంలో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. పూలజడ, రత్నాల ముక్కెర, చెవికమ్మలు, చేతికి వంకీలు, గాజులు, నడుముకు వడ్డాణం, మెడలో నానావిద ఆభరణములు, కాలి అందియలు మొదలయిన స్త్రీ స్వర్ణాభరణాలు ధరించి భక్తులకు దర్శనమిచ్చారని ప్రధాన అర్చకులు వేణుగోపాలన్ తెలిపారు. స్వామివారిని ఊరేగింపుగా అహోబిల మఠానికి తీసుకొచ్చారు. అక్కడ పీఠాధిపతి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడనుండి పల్లకి నవ నరసింహంలో ఒకరైన చత్రవట నరసింహ స్వామి ఆలయానికి చేరుకొని అక్కడ పూజ అనంతరం తిరిగి ఆలయానికి చేరుకున్నారు. రాత్రి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి శరభవాహనంపై ఆశీనులను చేసి గ్రామోత్సవం నిర్వహించారు.

అహోబిలంలో ఎమ్మెల్సీ గంగుల పూజలు : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిల లక్ష్మీ నరసింహ స్వామిని ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన అర్చకులు వేణుగోపాలన్ ఎమ్మెల్సీకి తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్సీ 46వ పీఠాధిపతిని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎగువ అహోబిలంలో : ఎగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి ఉత్సవమూర్తి జ్వాల నరసింహస్వామిని ప్రత్యేకంగా అలంకరించి పొన్న చెట్టు వాహనంపై ఆశీనులను చేసి మాడవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. అహోబిలం పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.



పూజలు నిర్వహిస్తున్న పీఠాధిపతి

సృష్టికర్తకు మరో రూపం ఇంజనీర్లు

- ఛైర్మన్ మిద్దె శాంతి రాముడు
- శాంతిరాంలో సిగ్మా-2023 ప్రారంభం

ప్రజాశక్తి - పాణ్యం

ఇంజనీర్లు మరో రూపంలో ఉన్న సష్టి కర్తలని (గ్లోబల్ ఇన్వెన్షన్స్), అంతర్జాతీయ స్థాయిలో నూతన ఆవిష్కరణల వైపు విద్యార్థులను ప్రోత్సహించడమే తమ కళాశాలల లక్ష్యమని ఆర్‌జిఎం, శాంతి రాం విద్యా సంస్థల అధినేత డా మిద్దె శాంతి రాముడు అన్నారు. శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో విద్యార్థులు తమ స్వీయ అనుభవాలు లక్ష్యాలను పంచుకునేందుకు ఏర్పాటు చేసిన సిగ్మా 2023ని ఆయన ప్రారంభించారు. ఎపి, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొని పరిశోధనా పత్రాలను సమర్పిస్తారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ డివి.అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డా ఎం.వి.ఎస్. సుబ్రహ్మణ్యం మాట్లాడారు. కార్యక్రమంలో కో కన్వీనర్ డా శేషయ్య, అన్ని విభాగాల అధిపతులు , విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న చైర్మన్ మిద్దె శాంతి రాముడు

పిహెచ్ సిలపై హాల్ నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలోని పిహెచ్‌సిలపై హాల్ నిర్మాణాలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.6 పడకల హాలు ఏర్పాటు చేయనున్నారు. అందుకు సంబంధించి జిల్లా వైద్య అధికారులు ఆర్‌అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులను సంప్రదించి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పిహెచ్‌సిల పైన హాల్ నిర్మాణాలు పూర్తి అయితే వైద్య సేవలు మరింత పెరిగే అవకాశం ఉంది. జిల్లాలో 30 పిహెచ్‌సిలలో వాటిపైన హాలు ఏర్పాటుకు అనుమతులు లభించాయి. అందులో 16 ట్రైబల్ పీహెచ్‌సీలు, 14 రూరల్ పిహెచ్‌సిలలో నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈ నిర్మాణాలకు సంబంధించి ఒక్కొక పిహెచ్‌సికి ఎన్‌హెచ్‌ఎం కింద నిధులు రూ.9.80 లక్షలు మంజూరు అయ్యాయని డిఎంహెచ్‌ఒ వెల్లడించారు.

పరీక్షలన్నీ పిహెచ్‌సిల్లోనే చేయాలి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రతి పిహెచ్‌సిలో ప్రజలకు అన్ని రకాల టెస్టులను ల్యాబ్‌లోనే చేయాలని, టెస్టులు బయటికి పంపితే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వెంకటరమణ హెచ్చరించారు. శుక్రవారం నంద్యాల మండలం ఎంపీడీవో కార్యాలయంలో జిల్లాలోని పిహెచ్‌సిల ల్యాబ్ టెక్నీషియన్లకు ప్రస్తుత పరికరాలు, నూతన సాంకేతికతపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పరికరాలను ఎలా ఉపయోగించుకోవాలో తెలుసుకోవాలన్నారు. ల్యాబ్‌లో హిమోగ్లోబిన్ పరీక్షలు సమగ్రంగా నిర్వహించి హెచ్ బి శాతాన్ని ఖచ్చిత మోతాదులో చేయాలన్నారు.

కూల్ డ్రింక్ షాప్‌లు తనిఖీ

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరంలోని కూల్ డ్రింక్స్ షాపులను నంద్యాల లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ అనిత శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఆమె మాట్లాడుతూ కూల్ డ్రింక్ షాపుల్లో ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని అందిన ఫిర్యాదు మేరకు తమ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టామన్నారు.

రసవత్తరంగా బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలో శుక్రవారం ఎద్దుల బండలాగుడు పోటీలు రస్తవత్తరంగా జరిగాయి. గ్రామంలో పట్టాభిరామ ఆలయంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయ సమేత విగ్రహ ప్రతిష్ట వేడుకల కార్యక్రమం సందర్భంగా ఎద్దులకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. విజేతగా నిలిచిన వృషభాలకు బహుమతులు అందజేశారు.

మిర్చి క్వింటా రూ.2,200

ప్రజాశక్తి- నంద్యాల కలెక్టరేట్

నంద్యాల మిర్చి యార్డులో రెండోవ రోజు మిర్చి క్రయ విక్రయాలు జరిగాయి. శుక్రవారం మిర్చి మార్కెట్ యార్డుకు వచ్చిన మిర్చి ఉత్పత్తులను రైతుల నుండి కమిషన్ ఏజెంట్లు కొనుగోలు చేశారు. మిర్చి తేజ రకం క్వింటా రూ.2200 పోగా 341 రకం రూ.2110 వరకు ధర పలికింది. మళ్లీ తిరిగి సోమవారం మిర్చి కొనుగోళ్లు ప్రారంభమౌతాయని మార్కెట్ యార్డ్ సెక్రటరీ కల్పనా తెలిపారు.

బైజూస్ వంద శాతం అమలు చేయాలి : డిఇఒ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో బైజూస్ యాప్ వంద శాతం అమలయ్యేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ హెచ్‌ఎంలను ఆదేశించారు. శుక్రవారం నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీ కాలేజ్‌లోని వివేకానంద ఆడిటోరియంలో జిల్లాలోని హెచ్‌ఎంలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులకు అకాడమిక్ ఇయర్ ప్లానింగ్ గురించి పలు సూచనలు, సలహాలు చేశారు. జిల్లాలో ఫేషియల్ హాజరు పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పిల్లల హాజరు 100 శాతం ఉండాలని , బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారు పాఠశాలల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్కు అడ్జస్ట్మెంట్ కింద వెళ్లిన ఉపాధ్యాయులు కేటాయించిన స్థానాలకు వెళ్లారా ఇంకా మిగిలి ఉన్నారా, అలా ఉంటే వెంటనే వారి స్థానాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. పక్కాగా మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని ఆమె ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులను రిసీవ్ చేసుకోవడంలో, పాఠశాలకు వచ్చిన వ్యక్తులను రిసీవ్ చేసుకోవడంలో హెచ్‌ఎంలు ఇతరులకు రోల్ మోడల్‌గా ఉండాలన్నారు. సమావేశంలో డిప్యూటీ డిఇఒ బేగ్, ఎంఇఒ బ్రహ్మన్ నాయక్, ఇతర డివిజన్ల డిప్యూటీ డిఈవోలు, ఎంఇఒలు, ఆయా పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఇఒ అనురాధ

వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని నందిపాడు గ్రామానికి చెందిన నాగ సుబ్బరాయుడు కుమారుడి వివాహ వేడుకలకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి హాజరై నూతన వధూవరులను శుక్రవారం ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని మదనంతపురం గ్రామానికి చెందిన కాంచాని వెంకటేశ్వరరెడ్డి నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి, కాట్రేడ్డి మల్లికార్జునరెడ్డి, నంద్యాల ప్రసాద్, వివేక్ జయలక్ష్మి రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే బిసి



శ్రీశైలం ప్రాజెక్టు : ప్రచారం చేస్తున్న నాయకులు



కొత్తపల్లి మండలంలో..



వెలుగోడు మండలంలో..



ఆత్మకూరు మండలంలో..

అ ని

పిడిఎఫ్ మద్దతుదారులను గెలిపించండి

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజుకు ఓటు వేసి గెలిపించాలని సుండిపెంట కాలనీలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.ఏసురత్నము, జాతీయ బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. రఘు రాముడు యాదవ్, సిఐటియు శ్రీశైలం మండల కార్యదర్శి చిన్న మారెన్న, సిఐటియు నాయకులు మల్లికార్జున, నాగ సైదయ్య ప్రచారం చేశారు. సుండిపెంట ప్రభుత్వ పాఠశాల, పాలిటెక్నిక్, ఐటిడిఏ కార్యాలయము, డిగ్రీ కళాశాల, ఫారెస్ట్ ఆఫీసు,ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ కార్యాలయాలలో పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని కోరారు. నిరంతర ప్రజా ఉద్యమాలను బలపరుస్తూ వాటిలో ప్రత్యక్షంగా పాల్గొంటూ ఉద్యోగులకు, నిరుద్యోగు లకు, కార్మికులకు ప్రభుత్వం చేసే అన్యాయాలకు వ్యతిరేకంగా గలము విప్పి మాట్లాడే నాయకుడు పోతుల నాగరాజు అన్నారు. 198 ప్రజాసంఘాల మద్దతు తెలిపిన పోతుల పిడిఎఫ్ అభ్యర్థి పోటీ బరిలో ఉన్నారని, నిజాయితీగా పనిచేసే నాయకులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. జి. మల్లికార్జున, గాలయ్య, పోలయ్య, నాగ వెంకటేశ్వర్లు, చిన్న ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని ఎపి వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, మండల అధ్యక్షులు నరేష్, కెవిపిఎస్ జిల్లా నాయకులు సంపత్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని పాత మాడుగుల గ్రామంలో పోతుల నాగరాజుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. వ్యకాసం నాయకులు అశోక్, నరసింహ, దేవకుమార్ పాల్గొన్నారు. **బేతంచెర్ల :** ప్రజా సమస్యలపై చట్టసభల్లో పాలక ప్రభుత్వాలను ప్రశ్నించే వారిని ఎమ్మెల్సీలుగా ఎన్నుకుందాం సిఐటియు జిల్లా నాయకులు వై ఎల్లయ్య, వైబి వెంకటేశ్వర్లు, జి శేబారాణి అన్నారు. మండల కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయం ఆర్ ఈశ్వరయ్య, బాలయ్య అధ్యక్షతన కార్మిక, ప్రజాసంఘాల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించే విధంగా కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు షేబారాణి, సిఐటియు మండల కార్యదర్శి రహంతుల్లా, పట్టణ కార్యదర్శి సంజీవ నాయుడు, నాగేంద్రమ్మ, ఫాతిమా, బి నాగలక్ష్మి, వెంకటరమణ, చిన్న వెంకటేశ్వర్లు, కార్మికులు పాల్గొన్నారు. **ప్యాపిలి :** ప్రజా సమస్యలపై చట్టసభలు ల్లో మాట్లాడే అభ్యర్థుల్ని గెలిపించుకోవాలని సీఐటీయూ మండల కార్యదర్శి చిన్న రహిమాన్, శ్రీనివాసులు, ఇలియాజ్ అన్నారు. పట్టణ కేంద్రం, మండలంలోని వెంగ ళంపల్లి, ఎన్ రంగాపురం, ఓబుల దేవరపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గుర్రప్ప, రాముడు, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. **వెలుగోడు :** పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు గెలుపుకై కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రామదాసు మండలం లోని మాధవరం గ్రామంలో ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు. **ఆత్మకూరు :** ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులను గెలిపించాలని డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు ఏ రణధీర్, ఎపి రైతు సంఘం మండల అధ్యక్షులు మా బాషలు కోరారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రైవేట్ స్కూల్స్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. **పాములపాడు:** సమాజ సేవా గుణం కలిగిన ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు సామన్న, హనుమంతు, మహమ్మద్ గని, ఈశ్వర్‌లు ఎమ్మెల్సీ ఓటర్లను అభ్యర్థించారు. పెద్దల సభలో ప్రజావాణి వినిపించే సత్తా కలిగిన వ్యక్తి నాగరాజుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి

ప్రశ్నించే గొంతుకను గెలిపించండి : బిసి సంఘం

బనగానపల్లె : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకను గెలిపించాలని బిసి సంఘం జిల్లా నాయకులు పాండురంగ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ బనగానపల్లె నియోజకవర్గ కన్వీనర్ మద్దయ్య యాదవ్‌లు కోరారు. శుక్రవారం మండలంలోని క్రిష్ణగిరి జోలాపురం పాతపాడు మీరాపురం సాధు కొట్టం మాదాసు పల్లె యాగంటిపల్లె తదితర గ్రామాలలో బీసీ సంఘం, యాదవ సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. నాయకులు లింగాల కుమారస్వామి యాదవ్, కొంగని పవన్ కుమార్ యాదవ్, మహేష్ యాదవ్, రాము యాదవ్, రామ మద్దిలేటి యాదవ్, బాలకృష్ణ, విజయ్, రాజేష్, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు .

పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుకు కాంగ్రెస్ పార్టీ మద్దతు

నంద్యాల కలెక్టరేట్ : పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు కాంగ్రెస్ పార్టీగా మద్దతు తెలుపుతూ, వారి విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని నంద్యాల పార్లమెంట్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జె.లక్ష్మీ నరసింహ యాదవ్ కోరారు. **ఆళ్లగడ్డ:** అభ్యర్థి పోతుల నాగరాజుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని కాంగ్రెస్ నంద్యాల పార్లమెంటు జిల్లా డిసిసి అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల వద్ద పోతుల నాగరాజుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సమస్యల పైన చర్చించాలంటే పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపు అవసరం అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, కార్మికులు, కర్షకులు చేస్తున్న పోరాటాలకు పిడిఎఫ్ అభ్యర్థులు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రజల గొంతును శాసనమండలిలో వినిపించేందుకే పోతుల నాగరాజును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి శంసుల్ హక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చాకలి పుల్లయ్య, ఆళ్లగడ్డ మండల అధ్యక్షుడు బరగడ్ల హుస్సేన్ బాషా, సిరివెళ్ళ మండల అధ్యక్షుడు లక్ష్మీ నరసింహా, ఉయ్యాలవాడ మండల అధ్యక్షుడు ఇంటి వెంకట సుబ్బయ్య, నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సంజీవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎమ్మెల్యే శిల్పా సమావేశం

ప్రజాశక్తి - ఆత్మకూరు

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్‌లపై ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అధ్యక్షతన ఆత్మకూరు పార్టీ కార్యాలయం నందు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు నియోజవర్గ అబ్జర్వర్ సురేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ మధుసూదన్, నియోజవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. సమావేశంలో ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ వైసిపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైసిపి నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఓటు వేయాలో స్థానిక రాజకీయ నాయకులైన ఎంపీటీసీలకు జడ్పిటిసిలకు, కౌన్సిలర్లకు మాస్ ఓటింగ్ కార్యక్రమం కూడా ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. శిల్పా భువనేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్లకు గ్రామాల గ్రామాల వారీగా వార్డుల వారీగా ఎలక్షన్లు అబ్జర్వర్లను ఎంపిక చేసి వారికి వారి చేయవలసిన పని వివిధ విధానాలను తెలియజేశారు. ఈ సమావేశంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఆసియా, మండల ఎంపీపీ నల్ల కాలువ తిరుపాలమ్మ, ఎంపీటీసీలు కౌన్సిలర్లు, జడ్పిటిసి మెంబర్స్, నాయకులు పాల్గొన్నారు.

అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ దేవికి శుక్రవారం నాడు కొబ్బరికాయల సమర్పణ కార్యక్రమం జరిగింది. చైత్రమాసంలో పౌర్ణమి తర్వాత వచ్చే మంగళవారం లేదా శుక్రవారం భ్రమరాంబ దేవికి కుంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగానే ఉదయం సంప్రదాయాన్ని అనుసరించి కొబ్బరికాయలు, పసుపు, కుంకుమ అమ్మవారికి సమర్పించారు.

శాసన మండలిని రద్దు చేయాలనుకునే

వైసిపికి ఎమ్మెల్సీ ఓటు అడిగే హక్కు లేదు : టిడిపి

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శాసన మండలిని రద్దు చేయాలి అని చెప్పిన సిఎం జగన్ మోహన్ రెడ్డికి, వైసిపి నాయకులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు అడిగే హక్కు లేదని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు శ్రీశైల మండలంలోని లింగాల గట్టులో టిడిపి బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. అలాగే ఇదేం కర్మ, ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. **బేతంచర్ల :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలిపించాలని తెలుగుదేశం పార్టీ బేతంచర్ల పట్టణ కార్యదర్శి షేక్షావలి చౌదరి, టైలర్ రాముడు బేతంచెర్ల నగర పంచాయతీలోని తొమ్మిదవ వార్డు నందు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి, త్రిబుల్ ఎక్స్ చౌదరి, ఆవుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు:** ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని మండలంలోని ఎర్రగుడురు, ఇస్కాల, చెలిమిల్ల, బానుముక్కుల, గ్రామాలలో టిడిపి నేతలు ఎమ్మెల్సీ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో టిడిపి నందికొట్కూరు అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, టిడిపి మండల అధ్యక్షులు హరినాధ రెడ్డి, టిడిపి నాయకులు చంద్రశేఖర్, శివ శంకర స్వామి, మండల తెలుగు యూత్ అధ్యక్షులు మధు, కృష్ణ, లింగాల సర్పంచ్ బాల మల్లేశ్వర్ రెడ్డి నాయకులు ఉన్నాం. రామ చౌదరి, లింగస్వామి, నారాయణలు ఉన్నారు. **బండి ఆత్మకూరు:** శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజును టిడిపి మండల అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి, టిడిపి నాయకులు తాటికొండ బుగ్గ రాముడు, నల్ల నాగేశ్వర్‌రెడ్డి, డి సిద్దయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ మచ్చలేని నాయకుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు జాకీర్‌ఖాన్, తాటికొండ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపికి ఓటు అడిగే హక్కు లేదు : మాజీ ఎమ్మెల్యే

కొలిమిగుండ్ల : ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపికి ఓటు అడిగే హక్కు కూడా లేదని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి అన్నారు. టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డితోపాటు టిడిపి రాష్ట్ర సెక్రటరీ నియోజకవర్గ పరిశీలకులు బాచి చౌదరితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాట్రేడ్డి మల్లికార్జునరెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు ఎం.రామేశ్వర్ రెడ్డి, ఎం.శివరామిరెడ్డి, విఆర్ లక్ష్మిరెడ్డి, కోటపాడు శివారెడ్డి, బందర్లపల్లె కేశవ, కలవటాల కృష్ణ, రంగారెడ్డి, భాస్కర్ రెడ్డి, కోయిలకుంట్ల మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గొంగటి హుసేన్ రెడ్డి, తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి నంద్యాల ప్రసాద్ వివేక్, బెలుం హుస్సేన్‌య్యా తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా



పాములపాడులో..



ప్రచారం చేస్తున్న మాజీ బిసి జనార్ధర్ రెడ్డి

వాలంటీర్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - జూపాడుబంగ్లా

గుండెపోటుతో అకాల మరణం పొందిన జూపాడుబంగ్లా గ్రామ వాలంటీర్ రీయాజుద్దీన్ కుటుంబ సభ్యులను నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ పరామర్శించారు. ఈ నెల 1వ తేదీన పింఛన్లు పంపిణీ చేసేందుకు సిద్ధమవుతుండగా రియాజుద్దీన్ గుండెపోటుతో చనిపోయాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం కుటుంబసభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోతే బాలయ్య, వైసీపీ మండల నాయకులు జంగాల పెద్దన్న, కిరణ్ కుమార్ రెడ్డి, ఉస్మాన్ బాష, శివానంద రెడ్డి, దేవ సహాయం, డాక్టర్ ఎర్రన్న, నక్క మల్లికార్జున, ఈఓఆర్ డి మణిమంజరి, పంచాయతీ కార్యదర్శి శాంతయ్య, తదితరులు పాల్గొని రియాజుద్దీన్ చిత్రపటానికి నివాళులర్పించారు.



బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE :: ALLAGADDA
O.S.No.226/2022

Ranagani Dhanujaya Goud ... Petitioner

V/S

Yeddula Varun Kumar, S/o. Moses,
aged about 48 years, Hindu, Bank Employee,
Opp. Essar Petrol Bunk, Near R.T.C. Bus Stand,
Kadapa Road, Allagadda Town & Mandal,
Nandyal Dist. ...Respondent

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా పై నెంబరు దావాలో అర్జీదారు/వాదికి దావా అర్జీ నిమిత్తము ప్రతివాది పై డిక్రీ కోరి అర్జీదారు/వాది అర్జీ దాఖలు చేసినాడు. పై అర్జీదారు/వాది O.S. No.226/2022 లో రెస్పాండెంట్/ ప్రతివాది పెర్మనెంట్ ఇంజక్షన్ కోరి అర్జీ దాఖలు చేసినాడు. కోర్టు వారు మీ హాజరు నిమిత్తమై మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీ నుండి జవాబు లేదందున పై కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా మీ హాజరుకై వాయిదా 12-05-2023వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు గాని, మీ తరపున న్యాయవాది గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోగలరు. లేని యెడల మీ పరోక్షములో పిటిషన్ ను తీర్మానం జరుగునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 12-05-2023

పి.సూర్యనారాయణ రెడ్డి,
అడ్వకేట్,
ఆళ్లగడ్డ.
సెల్ నెం.9440290577

ఘనంగా బుడ్డా రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - ఆత్మకూరు

మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పుట్టినరోజు వేడుకలను శ్రీశైలం మాజీ చైర్మన్ వంగాల శివరాం రెడ్డి, ప్రముఖ న్యాయవాది టిడిపి మండల పట్టణ అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి, జెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఏర్పాటు చేసిన బుడ్డా రాజశేఖరరెడ్డి జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా టీడీపీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి నాగూర్ ఖాన్, టీడీపీ మైనారిటీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కలిముల్లా, ఆత్మకూర్ టీడీపీ పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, తెలుగు యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పస్పిల్ మున్నా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కోసి అందరికి పంచిపెట్టారు, నాగూర్ ఖాన్ మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గ అభివృద్ధి చేసిన చరిత్ర బుడ్డా రాజన్న కే దక్కుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు. **మల్లన్నను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా శ్రీశైలం :** పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జీవుల నాయక్, తదితరులు వీరి వెంట ఉన్నారు.



టిడిపి ఆఫీస్‌లో కేకులు కట్ చేస్తున్న నాయకులు



సమాజంలో మార్పులు అవసరం : సిఐ

ప్రజాశక్తి - బేతంచెర్ల

ప్రస్తుత మానవ సమాజంలో మార్పు ఎంతో అవసరం అని సిఐ ప్రియతమ రెడ్డి అన్నారు. బేతంచర్ల మండల కేంద్రంలో ఓం శాంతి స్థాపనకు ఓం శాంతి సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ర్యాలీని సిఐ పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అంతకు ముందు ఓం శాంతి వ్యవస్థాపకులు ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ మాట్లాడుతూ ప్రస్తుతం కంప్యూటర్ యుగంలో ప్రజలు తమ అలవాట్ల ఆహార ఆరోగ్య విషయంలో ఎన్నో మార్పులు వచ్చాయని అందుకు అనుగుణంగానే మానవ సమాజం నడుచుకుంటుం దని వారన్నారు.

సెబ్ అసిస్టెంట్ కమిషనర్‌గా మధుమోహన్ రావు బాధ్యతలు

ప్రజాశక్తి నంద్యాల కలెక్టరేట్

చిత్తూరు జిల్లాలోని స్పెషల్ ఎన్ ఫోర్స్‌మెంట్ బ్యూరోలో అసిస్టెంట్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై నంద్యాల జిల్లా స్పెషల్ ఎన్ ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) విభాగానికి అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ కాబడిన సిహెచ్ మధు మోహన్ రావు శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ కె.రఘు వీర్ రెడ్డి జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో అసిస్టెంట్ కమిషనర్‌తో మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో నాటు సారా, అక్రమ మద్యం మొదలగునవి పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

మహారాజశ్రీ బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IANO-489 O. S. NO -148/ 2020

జి.ఎన్.ప్రసాద్ రెడ్డి. ...వాది

V/S

బి.శ్రీరామచంద్రుడు (since died his Lrs)
1.బి.మురళీకృష్ణ S/o Late
బి.శ్రీరామచంద్రుడు వయస్సు 35 సంవత్సరాలు,
సాధిక్ నగర్, Near బీసీ హాస్టల్, నంద్యాల.
2. బి.కిషోర్ S/o Late బి.శ్రీరామచంద్రుడు,
వయస్సు 32 సంవత్సరాలు, సాధిక్ నగర్,
Near బీసీ హాస్టల్, నంద్యాల.
3. బి.మహేష్ S/o Late
బి.శ్రీరామచంద్రుడు వయస్సు 30 సంవత్సరాలు,
సాధిక్ నగర్, Near బీసీ హాస్టల్, నంద్యాల.
...ప్రతివాదులు

పై IA NO-489 O. S. NO -148/ 2020 వాది ప్రతివాదులైన మీ ముగ్గురిపై 1.బి.మురళీ కృష్ణ, 2. బి.కిషోర్, 3. బి.మహేష్ ల పైన మీ తండ్రి బి.శ్రీరామచంద్రుడు డెత్ బెనిఫిట్స్, లివ్ శాలరీ జప్తు కొరకు ప్రో ఆర్డర్ కొరకు పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు .అందు నిమిత్తం నీకు ఏమైనా ఆక్షేపణాలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట 17- 03- 2023 వ తేదీన ఉదయం 10-00 గంటలకు మీరు స్వయంగా కానీ, మీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీ అక్షేపణపలు తెలుపు కొనవలయును. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానిం చబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 17-03 -2023

ఇట్లు
బి.అబ్దుల్ ఖైర్,
వాదిపరం అడ్వకేటు,
బనగానపల్లె

మహారాజశ్రీ బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O. S. NO -147/ 2019

సాత్రి రాజేష్ మరియు వగైరాలు. ...వాదులు

VS

గద్దెల పుల్లమ్మ W/o హుసేని (3వ ప్రతివాది)
హరిజనవాడ, అవుకు. ...ప్రతివాదులు

3వ ప్రతివాదికి సమన్లు

పై కేసులో వాదులైన సాత్రి రాజేష్, సాత్రి రాజ్ కుమార్‌లు ప్రతివాదులపై పై కోర్టులో క్రింద కనపరిచిన షెడ్యూల్ ఆస్తి లో 1/3 + 1/3 భాగం కొరకు సివిల్ దావా దాఖలు చేసి ఉన్నారు. కావున మూడవ ప్రతివాది అయినా గద్దెల లక్ష్మమ్మ హాజరు నిమిత్తం 10- 03- 2023 వ తేదీన ఉదయం 10-00 గంటలకు వాయిదా వేసినారు. కావున మీరు స్వయంగా కానీ, మీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీ అక్షేపణపలు తెలుపు కొనవలయును. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

షెడ్యూల్

నంద్యాల జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ డిస్టిక్ ,అవుకు సబ్ రిజిస్టర్ కార్యాలయం, అవుకు గ్రామపంచాయతీ లిమిట్స్ లో ఉన్న ఆస్తి వివరములు

సర్వేనెంబర్ డోర్ నెంబర్
839/1A1A3 9/63/3

తూర్పు- సాత్రి మధు ఇల్లు,
పడమర - ఎల్లప్ప ఖాలి స్థలం,
ఉత్తరం- రాస్తా ,
దక్షిణం - ఎస్ రామాంజనేయులు ఇల్లు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా 10-03 -2023

ఇట్లు
బి.అబ్దుల్ ఖైర్,
వాదిపరం అడ్వకేటు,
బనగానపల్లె

మహారాజశ్రీ బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O. S. NO -148/ 2020

జి.ఎన్.ప్రసాద్ రెడ్డి. ...వాది

V/S

బి శ్రీరామచంద్రుడు (since died his Lrs)
1.బి.మురళీకృష్ణ S/o Late
బి. శ్రీరామచంద్రుడు వయస్సు 35 సంవత్సరాలు,
సాధిక్ నగర్, Near బీసీ హాస్టల్, నంద్యాల.
2.బి.కిషోర్ S/o Late బి.శ్రీరామచంద్రుడు,
వయస్సు 32 సంవత్సరాలు, సాధిక్ నగర్,
Near బీసీ హాస్టల్, నంద్యాల.
3.బి.మహేష్ S/o Late బి.శ్రీరామచంద్రుడు,
వయస్సు 30 సంవత్సరాలు, సాధిక్ నగర్,
Near బీసీ హాస్టల్, నంద్యాల.
...ప్రతివాదులు **సమన్లు**

పై కోర్టులో వాది ప్రతివాదులైన మీ ముగ్గురి పై 1.బి.మురళీకృష్ణ, 2.బి.కిషోర్, 3.బి.మహేష్ ల పైన మీ తండ్రి బి.శ్రీరామచంద్రుడు ప్రామిసరీ నోటు అప్పు రాగోరి పై కోర్టులో దావా దాఖలు చేసి ఉన్నారు. అందు నిమిత్తం నీకు ఏమైనా ఆక్షేపణాలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట 17- 03- 2023 వ తేదీన ఉదయం 10-00 గంటలకు మీరు స్వయంగా కానీ, మీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీ అక్షేపణపలు తెలుపు కొనవలయును. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించ బడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా 17-03 -2023

ఇట్లు
బి.అబ్దుల్ ఖైర్
వాదిపరం అడ్వకేటు,
బనగానపల్లె

మహారాజశ్రీ బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O. S. NO -15/ 2022

గాజుల వెంకటలక్ష్మి. ...వాది

VS

దాసరి వెంకటేశ్వర్లు మరియు వగైరాలు
దాసరి శ్రీనివాసులు S/o లేట్ నరసింహులు
(2వ ప్రతివాది)
మార్కెట్ స్ట్రీట్, అవుకు.
...ప్రతివాదులు

2వ ప్రతివాదికి సమన్లు

పై కేసులో వాది అయినా గాజుల వెంకటలక్ష్మి కోర్టులో క్రింద కనపరిచిన షెడ్యూల్ ఆస్తి లో 1/3 భాగం కొరకు సివిల్ దావా దాఖలు చేసి ఉన్నారు కావున 2వ ప్రతివాది అయినా దాసరి శ్రీనివాసులు హాజరు నిమిత్తం 10- 03- 2023 వ తేదీన ఉదయం 10-00 గంటలకు వాయిదా వేసినారు. కావున మీరు స్వయంగా కానీ, మీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీ అక్షేపణపలు తెలుపు కొనవలయును. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

షెడ్యూల్

నంద్యాల జిల్లా , అవుకు మండలం ,అవుకు సబ్ రిజిస్టర్ కార్యాలయం , అవుకు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఆస్తి వివరములు

డోర్ నెంబర్ వార్డు నెంబర్
45-2 8

కొలతలు :
తూర్పు -పడమర-81 1/2 అడుగులు,
ఉత్తరం దక్షిణం 19 అడుగులు

సరిహద్దులు :
తూర్పు- పోతుల వెంకటేశ్వర్లు ఇల్లు,
పడమర- పోతుల వెంకటేశ్వర్లు ఇల్లు,
ఉత్తరం- పోతుల వెంకటసుబ్బయ్య ఇల్లు,
దక్షిణం -పోతుల వెంకటేశ్వర్లు ఇల్లు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా 10-03 -2023

ఇట్లు
బి.అబ్దుల్ ఖైర్,
వాదిపరం అడ్వకేటు, బనగానపల్లె

మహారాజ శ్రీ గౌరవనీయులైన డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో :
O.S 464/2022

ఎస్.నాగశేషులు.
...వాది

-Vs-

ఎస్.శ్రీనివాసులు తండ్రి లేట్ పాపన్న
R/o సాయి బాబా నగర్, నూనెపల్లె,
నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా. ...ప్రతివాది

దావా సమను

పై నెంబరు దావాలోని వాది, ప్రతివాది అయిన మీపై ఇంజక్షన్ కోరు నిమిత్తము నీ మీద వ్యాజము తెచ్చినందు వలన సదరు దావాకు ప్రత్యుత్తరము చెప్పుటకు గాను 24.03.2023వ తేదిన ఉదయం 10.30 గం॥లకు మీరు గానీ మీ తరపున వకీలు ద్వారా గాని హాజరై పై కోర్టు నందు ఆక్షేపణలు తెలియజేసుకొనవచ్చును. లేనిచో సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 24/03/2022

ఇట్లు
జి.శేషశయనరావు,
యం.శ్రీరాములు,
అర్జిదారు న్యాయవాదులు,
డోన్ - 518222, నంద్యాల జిల్లా.
సెల్ : 9440336016

మహారాజ శ్రీ గౌరవనీయులైన డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో :
O.S 462/2022

యు.సుబ్బమ్మ. ...వాది

-Vs-

ఎస్.శ్రీనివాసులు తండ్రి లేట్ పాపన్న
R/o సాయి బాబా నగర్, నూనెపల్లె,
నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా. ...ప్రతివాది

దావా సమను

పై నెంబరు దావాలోని వాది, ప్రతివాది అయిన మీపై ఇంజక్షన్ కోరు నిమిత్తము నీ మీద వ్యాజము తెచ్చినందు వలన సదరు దావాకు ప్రత్యుత్తరము చెప్పుటకు గాను 24.03.2023వ తేదిన ఉదయం 10.30 గం॥లకు మీరు గానీ మీ తరపున వకీలు ద్వారా గాని హాజరై పై కోర్టు నందు ఆక్షేపణలు తెలియజేసుకొనవచ్చును. లేనిచో సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 24/03/2022

ఇట్లు
జి.శేషశయనరావు,
యం.శ్రీరాములు,
అర్జిదారు న్యాయవాదులు,
డోన్ - 518222, నంద్యాల జిల్లా.
సెల్ : 9440336016

మహారాజ శ్రీ గౌరవనీయులైన డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో :
O.S 463/2022

ఎస్.ఎన్.తిమ్మయ్య.
...వాది

-Vs-

ఎస్.శ్రీనివాసులు తండ్రి లేట్ పాపన్న
R/o సాయి బాబా నగర్, నూనెపల్లె,
నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా. ...ప్రతివాది

దావా సమను

పై నెంబరు దావాలోని వాది, ప్రతివాది అయిన మీపై ఇంజక్షన్ కోరు నిమిత్తము నీ మీద వ్యాజము తెచ్చినందు వలన సదరు దావాకు ప్రత్యుత్తరము చెప్పుటకు గాను 24.03.2023వ తేదిన ఉదయం 10.30 గం॥లకు మీరు గానీ మీ తరపున వకీలు ద్వారా గాని హాజరై పై కోర్టు నందు ఆక్షేపణలు తెలియజేసుకొనవచ్చును. లేనిచో సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 24/03/2022

ఇట్లు
జి.శేషశయనరావు,
యం.శ్రీరాములు,
అర్జిదారు న్యాయవాదులు,
డోన్ - 518222, నంద్యాల జిల్లా.
సెల్ : 9440336016

మహారాజ శ్రీ గౌరవనీయులైన డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో :
O.S 461/2022

ఎస్.వి.సుబ్బయ్య. ...వాది

-Vs-

ఎస్.శ్రీనివాసులు తండ్రి లేట్ పాపన్న
R/o సాయి బాబా నగర్, నూనెపల్లె,
నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా. ...ప్రతివాది

దావా సమను

పై నెంబరు దావాలోని వాది, ప్రతివాది అయిన మీపై ఇంజక్షన్ కోరు నిమిత్తము నీ మీద వ్యాజము తెచ్చినందు వలన సదరు దావాకు ప్రత్యుత్తరము చెప్పుటకు గాను 24.03.2023వ తేదిన ఉదయం 10.30 గం॥లకు మీరు గానీ మీ తరపున వకీలు ద్వారా గాని హాజరై పై కోర్టు నందు ఆక్షేపణలు తెలియజేసుకొనవచ్చును. లేనిచో సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 24/03/2022

ఇట్లు
జి.శేషశయనరావు,
యం.శ్రీరాములు,
అర్జిదారు న్యాయవాదులు,
డోన్ - 518222, నంద్యాల జిల్లా.
సెల్ : 9440336016

మహారాజ శ్రీ గౌరవనీయులైన డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో :
I.A 1089/2022 O.S 464/2022

ఎస్.నాగశేషులు. ...అర్జీదారు

-Vs-

ఎస్.శ్రీనివాసులు తండ్రి లేట్ పాపన్న
R/o సాయి బాబా నగర్, నూనెపల్లె,
నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా.
...రెస్పాండెంటు

నోటీసు

సదరు నెంబరు అర్జిదారు మీపై పరిమినెంట్ ఇంజక్షన్ దావా దాఖలు చేసియున్నాడు మరియు మెషన్ దాఖలు చేసియున్నందున ఈ విషయపై నీకు ఆక్షేపణనున్న ఎడల 24/3/2023వ తేదిన ఉదయం 10-30 గం॥లకు ఖుద్దున గానీ వకీలు ద్వారా గానీ ఈ కోర్టులో మీరు హాజరై పై కోర్టు వారితో మనవి చేసుకొనవలసినది. లేని యెడల సదరు విషయముపై మీ పరోక్షమందు విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 24/03/2022

ఇట్లు
జి.శేషశయనరావు,
యం.శ్రీరాములు,
అర్జిదారు న్యాయవాదులు,
డోన్ - 518222, నంద్యాల జిల్లా.
సెల్ : 9440336016

మహారాజ శ్రీ గౌరవనీయులైన డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో :
I.A 1087/2022 O.S 462/2022

యు.సుబ్బమ్మ. ...అర్జీదారు

-Vs-

ఎస్.శ్రీనివాసులు తండ్రి లేట్ పాపన్న
R/o సాయి బాబా నగర్, నూనెపల్లె,
నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా.
...రెస్పాండెంటు

నోటీసు

సదరు నెంబరు అర్జిదారు మీపై పరిమినెంట్ ఇంజక్షన్ దావా దాఖలు చేసియున్నాడు మరియు మెషన్ దాఖలు చేసియున్నందున ఈ విషయపై నీకు ఆక్షేపణనున్న ఎడల 24/3/2023వ తేదిన ఉదయం 10-30 గం॥లకు ఖుద్దున గానీ వకీలు ద్వారా గానీ ఈ కోర్టులో మీరు హాజరై పై కోర్టు వారితో మనవి చేసుకొనవలసినది. లేని యెడల సదరు విషయముపై మీ పరోక్షమందు విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 24/03/2022

ఇట్లు
జి.శేషశయనరావు,
యం.శ్రీరాములు,
అర్జిదారు న్యాయవాదులు,
డోన్ - 518222, నంద్యాల జిల్లా.
సెల్ : 9440336016

మహారాజ శ్రీ గౌరవనీయులైన డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో :
I.A 1091/2022 O.S 463/2022

ఎస్.ఎన్.తిమ్మయ్య. ...అర్జీదారు

-Vs-

ఎస్.శ్రీనివాసులు తండ్రి లేట్ పాపన్న
R/o సాయి బాబా నగర్, నూనెపల్లె,
నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా.
...రెస్పాండెంటు

నోటీసు

సదరు నెంబరు అర్జిదారు మీపై పరిమినెంట్ ఇంజక్షన్ దావా దాఖలు చేసియున్నాడు మరియు మెషన్ దాఖలు చేసియున్నందున ఈ విషయపై నీకు ఆక్షేపణనున్న ఎడల 24/3/2023వ తేదిన ఉదయం 10-30 గం॥లకు ఖుద్దున గానీ వకీలు ద్వారా గానీ ఈ కోర్టులో మీరు హాజరై పై కోర్టు వారితో మనవి చేసుకొనవలసినది. లేని యెడల సదరు విషయముపై మీ పరోక్షమందు విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 24/03/2022

ఇట్లు
జి.శేషశయనరావు,
యం.శ్రీరాములు,
అర్జిదారు న్యాయవాదులు,
డోన్ - 518222, నంద్యాల జిల్లా.
సెల్ : 9440336016

మహారాజ శ్రీ గౌరవనీయులైన డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో :
I.A 1093/2022 O.S 461/2022

ఎస్.వి.సుబ్బయ్య. ...అర్జీదారు

-Vs-

ఎస్.శ్రీనివాసులు తండ్రి లేట్ పాపన్న
R/o సాయి బాబా నగర్, నూనెపల్లె,
నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా.
...రెస్పాండెంటు

నోటీసు

సదరు నెంబరు అర్జిదారు మీపై పరిమినెంట్ ఇంజక్షన్ దావా దాఖలు చేసియున్నాడు మరియు మెషన్ దాఖలు చేసియున్నందున ఈ విషయపై నీకు ఆక్షేపణనున్న ఎడల 24/3/2023వ తేదిన ఉదయం 10-30 గం॥లకు ఖుద్దున గానీ వకీలు ద్వారా గానీ ఈ కోర్టులో మీరు హాజరై పై కోర్టు వారితో మనవి చేసుకొనవలసినది. లేని యెడల సదరు విషయముపై మీ పరోక్షమందు విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 24/03/2022

ఇట్లు
జి.శేషశయనరావు,
యం.శ్రీరాములు,
అర్జిదారు న్యాయవాదులు,
డోన్ - 518222, నంద్యాల జిల్లా.
సెల్ : 9440336016